నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 11, ఆగష్టు 2023 16 పేజీలు

## శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



16లో...

# ఫౌండేషన్లతో నిత్య సేవా..!


### సార్వత్రిక ఎన్నికలే నిర్వాహకుల టార్గెట్..!!

- ఎన్నికల ముందు మరింత విస్తృతంగా కార్యకలాపాలు..
- సామాజిక వర్గాన్ని నమ్ముతూ ప్రజల్లోకి
- నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటాపోటీగా ఆశావాహులు

**స్వచ్ఛంద సంస్థ(ఫౌండేషన్)లను ఏర్పాటు చేసి వాటి సేవాకార్యక్రమాలు చేపడుతూ ఆయా సంస్థలు ప్రజల మన్ననలు, అభిమానాలు పొందేందుకు తహతహలాడుతున్నాయి. సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలనే తపన సేవ సంస్థల నిర్వాహకులలో కనిపిస్తు ఉంటుంది. ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకునేందుకు ఆయా స్వచ్ఛంద సంస్థలు ఆరాటపడుతుంటాయి. సత్సంకల్పంతో ..సేవా ధృక్పథంతో కొన్ని సంస్థలు తమ కార్యకలాపా లను చిత్తశుద్ధితో కొనసాగిస్తుండగా.. మరికొన్ని సంస్థల నిర్వాహకులు తమ సొంత ప్రయోజనాల కోసం వాటిని వినియోగించుకునే ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం..**

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : స్వచ్చంద సంస్థల నిర్వాహకులు కొందరు తమ సేవాసంస్థల కార్యకలాపాలతో పరోక్షంగా లబ్ది పొందేందుకు ఆసక్తి కనబరుస్తుండటం మనం చూస్తునే ఉంటాం. తమ స్వచ్ఛంద సంస్థల ద్వారా కొనసాగుతున్న కార్యకలాపాలను చూపి లబ్ది పొందేందుకు ఆరాటపడుతుంటారు. నిత్యం తమ ఫౌండేషన్ ద్వారా ఏదో ఒక సహాయ కార్యక్రమాలను చేపడుతూ నిర్వాహకులు ప్రజల నోళ్లలో నానుతుంటారు. ఇది అలా ఉంటే జరగనున్న సార్వత్రిక ఎన్నికల

వివరాలు 2 లో..






## ఓపిఎస్ పునరుద్ధరణకై పోరు

- రేపు ఛలో హైద్రాబాద్‌కు పిలుపు
- సిపిఎస్‌తో నష్టపోతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు
- ప్రభుత్వ హామీ అమలుకు డిమాండ్

ప్రభాతవార్త, సూర్యాపేట : కొంత కాలంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోరు సాగిస్తున్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రయోజనం కలిగింది. పరిస్థితులను గమనిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరోమారు సిపిఎస్ రద్దుకై ఉద్యమం చేపట్టారు. ఈ నేపధ్యంలో ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. పది రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్(టిఎస్‌సిపిఎస్‌ఈయు) పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలనే ఏకైక లక్ష్యంతో ఇప్పుడు కాకకపోతే ఇంకెప్పుడు

# గృహలక్ష్మికీ తప్పని తిప్పలు

- ఆదాయం సర్టిఫికెట్ కోసం మహిళల ఉరుకులు పరుగులు
- కిక్కిరిసిన మీసేవా కేంద్రాలు
- వేలు దండుకుంటున్న దళారులు
- గడువు పెంచాలంటున్న మహిళలు



తుంగతుర్తి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం మహిళలకు వరంగా మారిన ఆ పథకం కింద ఇల్లు దక్కించుకోవాలంటే మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 వరకు అనగా రెండు మాత్రమే మిగిలి ఉండడంతో మీసేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ పథకం కింద సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుంది. మహిళ పేరు మీద బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు ఇస్తామని మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది.

# రెండు రకాలుగా ఓటేసే అవకాశం



2 లో..

ప్రభాతవార్త-నల్లగొండ : తెలంగాణ రానున్న శాసనసభ ఎన్నికల్లో దివ్యాంగులు, 80ఏళ్లునిండిన వృద్ధులకు మొదటిసారిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇటీవల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ విధానం అమలు చేసింది. ఇప్పటివరకు ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, ఉద్యోగులు మాత్రమే పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేవారు.

# ఓపిఎస్ పునరుద్ధరణకై పోరు

మెదటి పేజీ తరువాయి

అనే నినాదంతో జూలై 16 నుండి 31 వరకు బస్సు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రకు స్పందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 3 నుండి 6 వరకు జరిగిన శాసనసభ సమావేశాల్లో సానుకూలంగా స్పందించారు. పలు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం కొనసాగుతున్నందున ముఖ్యమంత్రి తప్పనిసరిగా తెలంగాణలో కూడా అమలు చేస్తారని ఆ సంఘం నాయకులు భావిస్తున్నారు. అయినప్పటికీ పట్టు వదలని విక్రమార్కులుగా టిఎస్‌సిపిఎస్‌ఈయు నాయకుల పోరు కొనసాగిస్తున్నారు. ఆ సంఘం రాష్ట్ర భాద్యులు స్నితప్రజ్ఞ, నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 2004, సెప్టెంబర్ 1 నుండి ఉద్యోగంలో చేరిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ బలవంతంగా సిపిఎస్ విధానంలోకి నెట్టివేయబడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానంలో ఉన్నారు. రద్దు చేయకపోతే ఎంతగానో నష్టపోనున్నారు. సిపిఎస్/పిఎఫ్ఆర్‌డిఎ చట్టం ప్రకారం ఉద్యోగులు స్వంత వేతనం నుండి ప్రతి నెలా 10 శాతం వేతనం మినహాయించుకుని షేర్ మార్కెట్‌లో పెడతారు. ఈ మార్కెట్ ఒడిదుడుకుల ద్వారా వచ్చిన డబ్బులు మాత్రమే ఉద్యోగికి ఇవ్వబడుతుంది. ముఖ్యంగా రిటైర్మెంట్ తరువాత బెనిఫిట్స్ అందుతాయి. పాత పెన్షన్ విధానంలో హెల్త్ కార్డు, పిఆర్‌సి డిఎ పెరుగుదల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సిపిఎస్ విధానంలో సదరు ప్రయోజనాలు లేవు. ఈ మధ్య కాలంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. 2017 నుండి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. టిఎస్‌సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో హైద్రాబాద్, నిర్మల్, గజ్వేల్‌లో లక్ష మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులతో జన జాతర, ఆయుధ ధర్మదీక్ష, జనగర్జన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన దీక్షలు కూడా చేపట్టారు. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నారు. ఛలో హైద్రాబాద్ ద్వారా ఓపిఎస్ సాధనకు ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు రావాలని సంఘ నాయకులు కోరుతున్నారు. ఓపిఎస్‌తో ఉద్యోగి మృతి చెందిన ఒక్క రోజులోనే అతనికి సంబంధించిన అన్ని బెనిఫిట్స్ క్లెయిమ్ అవుతాయి. సిపిఎస్ విధానంలో క్లెయిమ్ చేసుకునే విధానం తెలుసుకునేందుకే సమయం పడుతుందని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు. అత్యవసర సమయంలో ఆదుకునే జిపిఎఫ్ సదుపాయం లేకుండా పోతుంది. సిపిఎస్ రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని కేంద్ర ఆర్థిక శాఖ కూడా తేల్చి చెప్పింది. అయినప్పటికీ గత ఏడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ఆశించిన ఫలితం దక్కడం లేదు. ఉద్యోగి తన జీవితంలో పదవీ విరమణ అనంతరం ఎవరిపై ఆధారపడకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన పెన్షన్ అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2001-02 బడ్జెట్ సమావేశాల్లో అప్పటి ఎన్‌డిఎ ప్రభుత్వం ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్‌లో మార్పు చేసేందుకు బికె భట్టాచార్య నేతృత్వంలో హైపవర్ కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ ప్రతిపాదనల మేరకు 23 ఆగస్టు, 2003న ఆమోదించారు. సదరు ప్రతిపాదనలకు అనుగుణంగా డిసెంబర్ 2003లో పిఎఫ్ఆర్‌డి బిల్లును ప్రవేశపెట్టి అమోదించారు. పీఎఫ్ ఆర్‌డి ప్రకారం జనవరి 1, 2004 నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగస్తులకు నూతన పెన్షన్ విధానం(జాతీయ పెన్షన్ పథకం) అమలులోకి తీసుకువచ్చారు. 2013లో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్‌లో పీఎఫ్ఆర్‌డిఎను చట్టంగా మార్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రభుత్వ పెన్షన్ సంస్కరణల్లో భాగంగా అప్పటి వరకు ఉన్న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ జీవో 653, 654, 655 ప్రకారం 23 సెప్టెంబర్, 2004 ప్రకారం 1 సెప్టెంబర్, 2004న ఉద్యోగంలో చేరిన వారికి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నాటి నుండి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మెడకు చుట్టుకుంది. 2004కు ముందున్న వారు పెన్షన్‌ను పొందుతున్నప్పటికీ ఆ తరువాత ఉద్యోగంలో చేరిన వారు పెన్షన్‌కు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఇదే సరైన సమయమంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళనకు సిద్ధమై ఈ నెల 12న ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. టిఎస్‌సిపిఎస్‌ఈయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గునగంటి నర్సింహరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసేంత వరకు పోరు సాగించాలని, ప్రభుత్వం శాసనసభలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చి ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

# ఫౌండేషన్లతో నిత్య సేవా..!

మొదటి పేజీ తరువాయి

టార్గెట్‌గా పెట్టుకున్న పలు ఫౌండేషన్ల నిర్వాహకులు జిల్లాలో అక్కడక్కడ కనిపిస్తుంటారు. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు వారు విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. తాము ఎంచుకున్న అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి బరిలోకి దిగడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వివిధ ఫౌండేషన్ల నిర్వాహకులు ఆయా ప్రాంతాల్లో తమసేవా సంస్థల ద్వారా కార్యకలాపాలు కొనసాగించేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. తమ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏదో ఒక సహాయ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల్లో ఉంటూ తమ పరపతిని మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఫౌండేషన్ కార్యకలాపాలు అధికంగా కనిపిస్తుండటం గమనార్హం. నాయకుడుగాచలామణి అవుతున్న నల్లగొండ మున్సిపాల్టీపరిధిలోని వార్డు కౌన్సిలర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్న పిల్లి రామరాజు యాదవ్ ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి తమ ఫౌండేషన్ పేరిట ముమ్మరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తనదైన తరహాలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ నియోజకవర్గ ప్రజల్లో ఇప్పటికే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని యువతను ఆకర్షించేందుకు పండగల సందర్భంగా వినాయకుని విగ్రహాలు, దుర్గమాత విగ్రహాలు వారికి ఉచితంగా అందజేసి అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు పిల్లి రామరాజు నిర్వహిస్తు ముందుకు పోతున్నారు. అంతేగాకుండా నియోజకవర్గంలో ఎవరు చనిపోయినా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబాలను అక్కున చేర్చుకుంటున్నారు. అంతేకాకుండా కుటుంబాలకు చెందిన అమ్మాయిల వివాహాలకు కూడా తమవంతు ఆర్థిక సహాయాన్ని పిల్లి రామరాజు అందిస్తున్నారు. ఇకపోతే అనాధకు ఆర్థిక సహాయం అందించడం, యువతను క్రీడలకు ప్రోత్సహించడం, అందుకు అవసరమైన వస్తు సామాగ్రిని తమ ఫౌండేషన్ ద్వారా సమకూర్చటం, రజకులకు ఇచ్చే విద్యుత్ పెట్టెల పంపిణీ, ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల్లో భర్తీకి అవసరమైన తర్ఫీదు యువతకు కల్పించే విధంగా తమ సంస్థ ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం, స్టడీ మెటీరియల్ పంపిణీ, పేద వర్గాలకుచెందిన వీధి వ్యాపారులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన తోపుడుబండ్లను ఉచితంగా అందజేయడం వంటి తదితర కార్యక్రమాలను నల్లగొండ నియోజకవర్గంలో ముమ్మరంగా పిల్లి రామరాజు కొనసాగిస్తూ ప్రజాదరణ పొందే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎవరికి ఆపద వచ్చినా వారికి ఆర్థిక సహాయం, మాట సహాయం చేస్తూ బాధితుల మనసును రామరాజు దోచుకుంటు న్నారు. అధికార పార్టీలో కొనసాగుతున్న పిల్లి రామరాజు బిసివాదంతో నల్లగొండ ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఉద్ధేశ్యంతో ముందుకు అడుగులు వేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వం గత 9సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పథకాలను గడప గడపకు తీసుకు వెళుతూ ముమ్మర ప్రచారం సాగిస్తు నియోజకవర్గంలో పర్యటనలను పిల్లి రామరాజు కొనసాగిస్తున్నారు. పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి సిద్ధమంటూ పిల్లి రామరాజు ప్రచార రథాలను కూడా అపుడే తయారు చేస్తుండటం విశేషం. ఇకపోతే శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి తాత గుత్తా వెంకటరెడ్డి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి ఓటర్లను ఆకర్షించే విధంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తూ వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు చేపడుతూ నిరుద్యోగ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగా ప్రజలను ఆకర్షించే విధంగా ఎప్పటికపుడు తరహాలోనే సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. రాజకీయపరంగా తన తండ్రికి ఉన్న పలుకుబడిని వినియోగించుకొని సార్వత్రిక ఎన్నికలలో నల్లగొండ లేదా మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏదో ఒక స్థానం నుంచి బరిలోకి దిగడానికి యోచనలో గుత్తా అమిత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే తిపర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు తంగడు సైదులుగౌడ్ చంద్రం ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్య క్రమాలను కొనసాగిస్తున్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెస్ టికెట్‌ను తండు సైదులు ఆశిస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆయా కుటుంబాల నుంచి జరగ నున్న ఎన్నికల్లో సహాయ సహకారాలు అందేలా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే తనదైన శైలిలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికలలోటికెట్ ఆశించి భంగపడ్డ తండు సైదులుగౌడ్ మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అదృష్టంపై నమ్మకం పెట్టుకున్న సైదులుగౌడ్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం ఖాయమని భావిస్తూ నల్లగొండ నియోజకవర్గం నుంచి సార్వత్రిక ఎన్నికలలో బరిలోకి దిగేందుకు సై అంటున్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమ పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నారు. కన్మంతరెడ్డి ఫౌండేషన్, నాగం ఫౌండేషన్ పేరుతో వారిద్దరు ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలను, యువతను ఆకర్షించే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్నారు. ఒక పక్క వారిద్దరు పార్టీ ఆదేశం మేరకు వివిధ కార్య క్రమాలలో కార్యకర్తలతో కలసి చురుకుగా పాల్గొంటూనే తమ తమ ఫౌండేషన్ల ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నారు. రాజకీయ రంగంలోకి ప్రవేశించాలనే ఆసక్తితోఫౌండేషన్లను ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా తమ వంతు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న నిర్వాహకులు ఆశించిన మేరకు తమ లక్ష్యాలను సాధిస్తారో.. లేదో..!! వేచి చూడాల్సిందే...!

# గృహలక్ష్మికి తప్పని తిప్పలు



మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఈ నెల 12 వరకే అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడంతో ఆదాయం సర్టిఫికెట్ల కోసం మీసేవా కేంద్రాలకు మహిళలు పెద్ద సంఖ్యలో బారులుతీరుతున్నారు. ఈ స్కీం కింద ఆర్థిక సహాయం గడువు తక్కువగా ఉండడంతో 12వ తారీకు లోపు ఇన్‌కమ్ సర్టిఫికెట్ పొందడం కోసం నానా ఆగచాట్లు పడుతున్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర రూపాయలు వార్షిక ఆదాయం పట్టణాల్లో అయితే రెండు లక్షల రూపాయల వార్షిక ఆదాయం కలిగి ఉండాలని షరతు విధించింది. దీని ప్రకారం మహిళలు ఆదాయం సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఇప్పటి వరకు చాలా పథకాలకు మహిళలకు ఇన్‌కమ్ సర్టిఫికెట్ తీసుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఈ పథకానికి ఇన్‌కమ్ సర్టిపికెట్ అవసరం కావడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌కమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో అంత తక్కువ సమయంలో ఇన్‌కమ్ సర్టిపికెట్ తీసుకోవడం మహిళలకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుంది. దీంతో తప్పని పరిస్థితుల్లో మహిళలు దళారులను ఆశ్రయిస్తున్నారు. సర్టిఫికెట్ పొందిన మహిళలు ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు అది సొంత స్థలమేనని ధృవీకరించేలా ఓటర్ గుర్తింపు కార్డు, ఇంటి పన్ను రశీదు, కరెంట్ బిల్లు, రసీదు, రేషన్‌కార్డు, బ్యాంకు అకౌంట్ తదితర వివరాలను దరఖాస్తు ఫామ్‌తో జత చేయాల్సి ఉంది. ఇవన్నీ చేసుకోవాలంటే వారం రోజులైన పడుతుందని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం వారం రోజులైనా గడువు పెంచాలని మహిళలు కోరుతున్నారు.

# రెండురకాలుగా ఓటేసే అవకాశం

మెదటి పేజీ తరువాయి

కోవిడ్ అనంతరం వయోవృద్ధులు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించి అమలుచేస్తోంది. జిల్లాల వారీగా ఓటరు జాబితాలో 80ఏళ్లు నిండిన వారు, దివ్యాంగులకు బిఎల్‌ఓలు గుర్తించారు.

## ఫాం-8లో దరఖాస్తు చేసుకుంటే...

దివ్యాంగులు, వయోవృద్ధులు ఫాం-8లో తమ వివరాలను పొందుపరిచి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ జారీకి ఎన్నికల సంఘం అనుమతిస్తుంది. ఈమేరకు ఓటరు జాబితాలో అధికారులు ప్రత్యేకంగా బ్యాలెట్ జారీకి ఎన్నికల సంఘం అనుమతిస్తుంది. ఈమేరకు ఓటరు జాబితాలో అధికారులు ప్రత్యేకంగా మార్కింగ్ చేయనున్నారు. సదరు వయోవృద్ధులు, దివ్యాంగులు నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయొచ్చు. లేనిపక్షంలో నిర్ణీత గడువులోగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ జారీ అయిన తర్వాత మార్చుకునే వీలుండదు.

# మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** మున్నూరుకాపు మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగుదలకు కృషిచేయాలని మున్నూరుకాపు, పరపతి సంఘం లీటెడ్ సొసైటీ ఉన్నత కార్యనిర్వహణాధికారి సర్దార్ పుట్టం పురుషోత్తమారావు పటేల్ అన్నారు. గురువారం మల్లేపల్లి టూరిజం డెవలప్మెంట్ రెస్టారెంట్‌లో మున్నూరు కాపు ముఖ్యనాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లాలు ఎదిగితే ఇంటికి వెలుగు దివ్వెలు విరభూస్తాయన్నారు. మున్నూరుకాపు మహిళా సభ్యత్వం ఉధృతంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు వాసుదేవులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశెట్టి కుమారు పటేల్, నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కోట్ల జగదీష్, పాల్వాయి నిరంజన్ పటేల్, పన్నాల శ్రీనివాస్, పెద్దిశెట్టి మహేందర్ లోకసాని నరేందర్ పటేల్, గోపాల శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే భగత్





హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 10:
ప్రజల సంక్షేమానికి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన 108,104 వాహనాలను హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన వాహనాలను స్వయంగా నడిపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, చాపల సైదులు, దోరేపల్లి వెంకన్న, సైదాచారి, వివిధ గ్రామాల సర్పంచ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక:**
హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి (సాగర్) మండలం సుంకిశాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ రమావత్ రవీందర్, వార్డు మెంబర్స్ పాల్తీ మునీ, పీల్తీ కస్నా, నాయకులు సుంకిశాల అంజి, పగిడిమర్రి బిక్షం తదితరులు చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే:**
మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా అనుముల మండలం వీర్లగడ్డతండా, పుల్లారెడ్డిగూడెం, పంగవానికుంటతండాలలో ఎస్ డీఎఫ్ నిధుల నుంచి 50 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్లకు సాగర్ ఎమ్మెల్యే భగత్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా తండావాసులు ఎమ్మెల్యే నోముల భగత్కు ఘణంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, ఎన్నమల్ల సత్యం, సర్పంచ్ సంధ్యారాణిరాము, మోగావత్ సాలిదశరధ, ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, ఉపసర్పంచ్ మనాది శత్రుర్, కమల, మార్కెట్ డైరెక్టర్ ఉడుతూరి శ్రీనివాస్రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మి, మనాది శేఖర్, కమల, యడవల్లి నాగరాజు, జానపాటి సతీష్, రావుల శ్రీను, సపావత్ నాగరాజు, భీమ్లా నాయక్, రమేష్, అశోక్కుమార్, రాము, లచ్చు, రమేష్, చంద్రమౌళి, బాలునాయక్, పంగా లక్ష్మణ్యాదవ్, గార్లపాటి అశోక్కుమార్, రాము, అచ్చు, రమేష్, చంద్రమౌళి, బాలునాయక్, గార్లపాటి ఎల్లయ్య, రాందాసు, సుజాద, సీత, వెంకట్రెడ్డి, హతిరాం, బీమ్లా తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 10:
హాలియా మున్సిపాలిటీ 3వ వార్డు ఎతస్స కాలనీ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య అమ్మమ్మ గోనే ముత్తమ్మ చాగంటి బాలయేసు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహానికి సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైరమన్ నల్లగొండ సుదాకర్, కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్, చాపల సైదులు, దోరేపల్లి వెంకన్న, షకీల్దాబా, అన్వరుద్దీన్, నడ్డి బాలరాజుయాదవ్, రావులపాటి ఎల్లయ్య, యడవల్లి నాగరాజు, మద్దిమడుగు కిషోర్, కేసాని రాజేష్, కందుల శివ, అఖిల్, కృష్ణ, ఇరిగి గోపి తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందజేత: హాలియా ఎస్సీ సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య అమ్మమక్మ గోనే ముత్తమ్మ మృతి చెందడగా ఫాస్టర్ దేవిడ్రాజు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అయన వెంట సురభి రాంబాబు, నగేష్ తదితరులు ఉన్నారు.



## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈవో:తరి రాములు

పెద్దఅడిశర్లపల్లి,ఆగస్టు10,ప్రభాతవార్త:



మండలంలోని రంగారెడ్డిగూడెం,తిరుమలగిరి,వద్దిపట్ల,మేడారం గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను గురువారం నాడు మండల విద్యాశాఖ అధికారి తరి రాములు ఆకస్మిక తనిఖీ నిర్వహించి పాఠశాలలను పరిశీలించడం జరిగింది, అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను, ఉపాధ్యాయులు పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను,విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనాలను, పాఠశాలల పరిసరాలను ఆయన పరిశీలించడం జరిగింది,అనంతరం విద్యార్థులకు ఏకరూప ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పెంపొందించేలా చేయాలని,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,అలాగే పాఠశాలలోని మధ్యాహ్నం భోజన విషయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో శ్రీనివాస్రావు,కె.మున్నా,వెంకటేశ్వర్లు,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 10:
హాలియా మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నాగులవంచ కాంతారావు 110 సంవత్సరాలు అనారోగ్య కారణంతో గురువారం మృతి చెందగా పార్థివ దేహానికి మున్సిపాలిటీ



కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట అనుముల మండల మహిళా అధ్యక్షురాలు చింతలచెర్వు రంగమ్మ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, అనుముల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు, నియోజకవర్గ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు మహ్మద్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ అన్నారు. గురువారం జడ్పి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు క్రీడాపోటీలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక మార్పులు కూడా వస్తాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమాన దృష్టితో స్వీకరించాలన్నారు. ఓటమి గెలుపుకు నాంది కావాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు పిజె నర్సింహారావు, సౌజన్య, సీతారాం నాయక్, ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, దేవకుమార్, నల్లా నర్సింహ, జనార్దన్రెడ్డి, ఈదయ్య పాల్గొన్నారు.

## హరిత మొక్కల పంపిణీ

చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ రాజు అన్నారు. హరితహారంలో భాగంగా స్థానిక 18వ వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికి విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కామిశెట్టి శైలజ భాస్కర్గుప్తా, గోపగోని లక్ష్మణ్గౌడ్, మాజీ సర్పంచు పాశం సంజయ్బాబు, కాలనీ వాసులు తదితరులున్నారు.

## ఆశావర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలి

చందంపేట,10ఆగష్టు,ప్రభావార్త:
చందంపేట మండలం తెలంగాణ గ్రామీణ ఆరోగ్యశాఖ వర్కర్ల సంఘం చందంపేట మండలంలో పనిచేస్తున్న ఆశావర్కర్లు తమను ఉద్యోగులుగా గుర్తించాలని దేవరకొండ ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు బోద లక్ష్మితో కలిసి గురువారం నల్లగొండ జిల్లా వైద్యఆరోగ్య అధికారి కొండల్రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆరోగ్య ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని,తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, పేస్కేల్ వేతనం, గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు బస్ పాస్లు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఇస్తున్న వేతనా లతో కుటుంబపోషణ ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతానని ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదని అన్నారు. తమ సమస్యలను జిల్లా అధి కారులకు విన్నవిస్తున్నామన్నారు.వెంటనే ప్రభుత్వం ఆశావర్కర్లను ఉద్యో గులుగా గుర్తించి ఫిక్స్డ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటమ్మ,పద్మ,రేణుక, సత్యవతి,విజయరాధ, రాజేశ్వరి, కళావతి, తదితర ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బోద వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

మునగాల, ఆగస్టు 10 ప్రభాతవార్త
బోద వ్యాధి నిర్మూలనకై ఆల్బెండజోల్, డిఇసి మాత్రలను స్థానిక కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు వేశారు. బోద వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్రలు వేసుకుంటే వ్యాధి రాకుండా నివా రించవచ్చన్నారు. ఒక్కసారి వ్యాధి సోకితే తగ్గడం కష్టమన్నారు. శరీరంలో మైక్రో ఫైలె రియా లార్వా నిరూ మ్ల నకు ప్రతి ఒక్కరు మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, వినోద, కవిత, సుజాత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**పత్రిక ప్రకటన**

ప్లాట్ కాగితాలు దొరికిన వారు ఇవ్వాలని బాధితుడి వినతి
ముంబాయికి చెందిన వజ్ర లింగమూర్తి బైక్పై హైదరాబాద్ నుండి నకిరేకల్కు వస్తుండగా తనకు చెందిన ప్లాట్ కాగితాలు పోయాయని దొరికిన వారు ఇవ్వాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్లాట్ డాక్యూమెంట్ నెంబర్ 3354/2016, సర్వే నెంబర్ 300, ప్లాట్ నెంబర్ 9గా ఉంటుందని కాగితాలు దొరికిన వారు తన సెల్ నెంబర్ 9324363733కి ఫోన్ చేసి ఇవ్వగలరని కోరారు.




# కార్మిక వ్యతిరేక మోదీని సాగనంపుదాం

కోదాడ టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోదీని సాగనంపుదామని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. దేశవ్యాప్తంగా రెండు రోజుల పాటు జరుగుతున్న మహా పడావ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ ర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం ఎదు ర్కొంటున్న అనేక సమస్యలపై, స్వా తంత్ర్యా నికి పూర్వమే సంపాదించు కున్నటువంటి 42 రకాల కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసిన మిగిలిన చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా చట్టాలు తీసుకువస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీని సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో నిత్యావసరక వస్తువుల ధరలు నియంత్రించడంలో మోదీ ఘోరంగా విఫల మయ్యారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సెకండ్ ఎఎంఎం పోస్టులను రెగ్యులర్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేసి జీవిత భీమాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలన్నారు. దేశ ంలో మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపిని గద్దె దింపాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు, లతీఫ్, జివి రాజు, పోతురాజు సత్యనారాయణ, రాఘవరెడ్డి, నాగరాజు, నాగార్జున, శ్రీనివాస్, సత్య నారాయణ, రవి, నాగుల్‌మీరా, కోటేశ్వరరావు, ఐలయ్య, బ్రహ్మం, అరవింద్, మోసిన్, సాయికుమార్, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటా...

కోదాడ రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, అధిష్టానం ఆదేశిస్తే కోదాడ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడడానికి సిద్ధం గా ఉన్నట్లు కాం గ్రెస్ పార్టీ నాయకులు, మాజీ పిసిసిఎస్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 స ంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వేలాది మంది విద్యార్థులకు విద్యా సేవలను అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనకు చేతనైన సహాయం ఈ ప్రా ంత ప్రజలకు అందిస్తున్నానన్నారు. నాటి తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు అన్ని వర్గాలకు చేరువై వారిలో ఒకడిగా ఉంటున్నానని, కాంగ్రెస్ పార్టీ నుండి అధిష్టానం ఆదేశిస్తే కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్య త్వాన్ని పునరుద్ధరించడం సంతోష కరమైన విషయమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని కేవలం ఓట్ల కోసమే రాష్ట్రాన్ని, దేశాన్ని అప్పులమయంగా మారుస్తున్నారని ఆరో పించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పిసిసి పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో చాలా మార్పు వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పందిరి ఫౌండేషన్ సీఈవో షేకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

మునగాల, ఆగస్టు 10 ప్రభాతవార్త

స్వంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామకంఠంలో ఉన్న పాత ఇల్లు, స్థలాలకు దస్తావేజు పేపర్లు ఉండక పోయినా ఇంటి నెంబర్ లేదా స్థలం ఉన్నా ధరఖాస్తు చేసుకోవచ్చుని తెలి పారు. దీనికి గడువు అయిపోయిందని భాదపడాల్సి న అవసరం లేదన్నారు. ధరఖాస్తుదారులు తమ తమ ధరఖాస్తులను ధరఖాస్తు ఫామ్ నింపి ఆధార్, రేషన్ కార్డు జతపరచి ధరఖాస్తు చేసుకుంటే చాలన్నారు. గృహలక్ష్మి ధరఖాస్తు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3 వేల ఇళ్లు పూర్తి అయిన తరువాత రెండవ దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని తెలిపారు. దశల వారీగా అర్హులకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామన్నారు. అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మ వద్దన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సుంకర అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఇంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మా, సత్యనారాయణరెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల శిక్షణను ఉపయోగించుకోవాలి

నడిగూడెం, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని రత్నవరం గ్రామంలో కార్మికుల శిక్షణలో భాగంగా గురువారం శిక్షణ కార్యక్రం చేపట్టారు. ఇళ్ల నిర్మాణంలో ఇంగ్లీష్ బాండ్, ఫ్లెమిష్ బాండ్‌కు సంబంధించిన గోడల నిర్మాణంపై ఉపాధ్యాయుడు కరుణసాగర్ మెళకువలు నేర్పారు. కార్మికులు గోడల నిరా ్మణంలో పాటించాల్సి న నియమాలు తెలియజేశారు. చెన్నకేశవాపురం గ్రామంలో రెండవ బ్యాచ్ ట్రెనింగ్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరా ్వహకుడు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సెకండ్ ఎఎన్ఎంల పెన్‌డౌన్

అనంతగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎఎన్ఎంలు గురువారం పిహెచ్‌సిలలో పెన్‌డౌన్ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఎఎన్ఎంలు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంలను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం భాదాకరమన్నారు. రెండవ ఎఎన్ఎంల భాదలు రాష్ట్ర ముఖ్యమంత్రి అర్ధం చేసుకుని వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఎఎన్ఎంల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో గోపమ్మ, ఉమాదేవి, రాజసులోచన, సుగుణ, లక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు వినతి అందజేసిన ఎఎన్ఎంలు

మునగాల, ఆగస్టు 10 ప్రభాతవార్త

గత 15 సంవత్సరాలు సెకండ్ ఎఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు గురువారం రేపాలకు వచ్చిన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెపు సుచరిత, బెజవాడ నరసమ్మ, అనంతుల లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోదాడ రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎర్రవరం స్టేజి వద్ద లారీ బైక్‌ను ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పొట్ట శ్రీను కందిబండ గ్రామంలో జరిగే ముత్యాలమ్మ పండుగకు వెళ్లేందుకు కుటుంబ సభ్యులను ఆటోలో ఎక్కించి తాను బైక్‌పై బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎర్రవరం స్టేజి వద్ద మేళ్లచెరువు నుండి వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టడంతో శ్రీను తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం కోదాడకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. భాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# విద్యార్థులకు కరాటే బెల్టుల బహుకరణ

కోదాడ టౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త



స్థానిక గణేష్‌నగర్‌లో గల శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు గురువారం కరాటే బెల్టులు, సర్టిఫికెట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మనోధైర్యం కల్పించే మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు హైద్రాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కోదాడకు అందుబాటులోకి తెచ్చిన మాస్టర్ కొండపల్లి క్రాంతికుమార్‌ను వారు అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు శిక్షణ కార్యక్రమాలు ఇప్పించి ఆత్మరక్షణ కోసమే కాకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక దృఢత్వాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు, రమేష్, నాగరాజు, ఎల్లయ్య, వాసు, భవాని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో భోధన సిబ్బందికి ఇంటర్వ్యూ

మునగాల, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు గంటల ప్రాతిపదికన భోధించుటకు టిజిటి ఇంగ్లీష్ పోస్టుకు అర్హత కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హతలు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీ వరకు ధరఖాస్తులను పాఠశాల కార్యాలయంలో అందజేయాలన్నారు.

## బోద వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

*నడిగూడెం, ఆగస్టు 10 ప్రభాతవార్త*



బోద వ్యాధి నిర్మూలనకై ఆల్బెండజోల్, డిఇసి మాత్రలను మండల వ్యాప్తంగా ప్రారంభించినట్లు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం బోద వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్, డీఈసీ మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్రలు వేసుకుంటే వ్యాధి రాకుండా నివారించ వచ్చన్నారు. ఒక్కసారి వ్యాధి సోకితే తగ్గడం కష్టమన్నారు. శరీరంలో మైక్రో ఫైలేరియా లార్వా నిరూ ్మలనకు ప్రతి ఒక్కరు మాత్రలు వేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హరినాథ్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, వైద్య సిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, రాధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిష్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

*చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ రెవిన్యూ పరధిలోని సర్వే నెం. 114లో 3.5 ఎకరాల భూమిని ఖబ్జా దారులు కనీలీ పత్రాలను సృష్టించి అక్రమంగా పట్టా చేయించుకున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆర్డిఓకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజవకర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి, పల్లె లింగస్వామి, సుక్క బుగ్గ రాములు, చామట్ల రమేష్, ఏర్పుల అర్జున్, కత్తుల పరమేష్, కత్తుల పద్మ, సుక్క లింగస్వామి, మస్కు నర్సింహా, పారిజాత తదితరులున్నారు.

## హామీలు అమలుపర్చడంలో ప్రభుత్వం విఫలం

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 10:*



హామీలు అమలుపర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని అందుకే కాంగ్రెస్ పార్టీలో ప్రజలు ఉత్సాహంగా చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్ అన్నారు. బుధవారం ఏఐసీసీ పిలుపు మేరకుఅనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో అదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లే నిద్ర నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బాణావత్ మోహన్‌నాయక్, లాలునాయక్, కోటి, సక్రునాయక్, కోటా, నెహ్రునాయక్, రమావత్ లింగా తదితరులు చేరగా కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం మాజీ ఎంపీటీసీ రమావత్ అంజమ్మసర్ధార్‌నాయక్, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌యాదవ్, హజారీగూడెం మాజీ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీనివాస్‌యాదవ్, గ్రామ శాఖ అద్యక్షులు విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

## కెవీపీఎస్ అధ్వర్యంలో సంక్షేమ హాస్టల్‌లో సర్వేలు

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 10:*



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవీపీఎస్) అధ్వర్యంలో సాగర్ నియోజకవర్గంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌లలో గురువారం సర్వేలను నిర్వహించారు. ఈసందర్భంగా కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని, ద్దె భవనాల్లో మౌలిక వసతులు లేవన్నారు. తక్షణమే సొంత భవనాలను నిర్మించాలన్నారు. పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నేటికి నోట్ బుక్స్‌లు దుప్పట్లు, పెటెట్లఉ ఇవ్వలేదని, హాస్టల్‌కి వార్డెన్లు రెగ్యులర్‌గా రావడం లేదని తెలిపారు. అధికారులు సంక్షేమ హాస్టల్‌లను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవీపీఎస్ మండల అధ్యక్షులు జీవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై క్రైస్తవుల భారీ శాంతిర్యాలి


*చింతపల్లి,10ఆగష్టు,ప్రభావార్త:*



మణిపూర్ ఘటనలో జాతులు,మతాల మద్య జరుగుతున్న హింసాత్మక ఘటనలో స్త్రీలపై అత్యాచారాలు చేయడం అమానుషం అని చింతపల్లి మండల పాస్టర్లు, ఫెలోషిప్ క్రైస్తవ జన సమితి దేవరకొండ డివిజన్ ఫెలోషిప్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు క్రైస్తవ సంఘాలు భారీ ర్యాలీ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలుచేశారు. మనమంతా భారతీయులం,మతాలు,కులాలు పేరుతో విడిపోకూడదని,అన్నదమ్ములవలె కలసి ఉండాలని నినదించారు.మణిపూర్‌లో జరగుతున్న హింసాత్మక ఘటనలను వెంటనే నిలుపుదల చేసి,శాంతిని పునరుద్దరింపజేయాలని పిలుపునిచ్చారు.అక్కడ వివిద తెగల మద్య ప్రారంభం అయిన ఘర్షణలు అనేక అకృత్యాలకు దారి తీశాయని అన్నారు. స్త్రీలను నగ్నంగా ఊరేగించడం అనాగరిక చర్య అని తెలిపారు.ఈ ఘర్షణలో 250 ప్రార్థనా మందిరాలను ధ్వంసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా శాంతికోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరంతహసీల్దార్ కార్యాలయంలో దేశసమైక్యతకోసం మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర జగన్, నేషనల్ ప్రెసిడెంట్ బెజవాడ రవి, క్రిష్టఫర్ , ప్రసాద్, ఏసుర,దేవదాస్, నాథనిల్,అమోసు, పరిమళకుమారి, లీలమ్మ, సామిల్, ఎలీసా, ఏసురత్నం, జక్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడి జన్మదిన వేడుకలు

*చింతపల్లి,10ఆగష్టు,ప్రభావార్త:*



చింతపల్లి మండలం నెల్వాలపల్లి గ్రామ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు,జైగౌడ్ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు పాలగోని శారదా వినోద్‌గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.సాయిరెడ్డి గూడెం సర్పంచ్,గౌడ సంఘం మండలాధ్యక్షుడు నిరంజన్ గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాల్వపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య గురువారం వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయడమే లక్ష్యంగా బీర్ల ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. నియోజకవరగనంలోని కరోనా సమయంలో ప్రతి గడపకు ఉడుత భక్తిగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరికి ఏక్కడ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు బుడిగి పెంటయ్య, రాష్ట్ర సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, జిల్లా నాయకులు సిలివేరు బాలరాజు, ఎస్సీ సెల్ భూపతి యాదగిరి, మాజీ మార్కెట్ డైరెక్టర్ విట్టల్ నాయక్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు బొంత సుధాకర్, మహిళా అధ్యక్షురాలు అంబా భాయ్, గ్రామశాఖ అధ్యక్షులు బింగి రమేష్, రామ్‌రెడ్డి, తిరుపతి, యూత్ జిల్లా నాయకులు ఇంజా నరేష్, ఎంఎస్‌యుఐ నాయకులు రవీందర్‌నాయక్, అమరేందర్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన సోషల్ వెల్ఫేర్ అధికారి

*గుండాల ప్రభాతవార్త:*



గుండాల మండల కేంద్రాల్లోని బీసీ బాలుర వసతి గృహాన్ని భువనగిరి డివిజన్ ఇంచార్జ్ అధికారి వసంత గురువారం ఉదయం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు కండలన కలకలు వస్తున్నందున జాగ్రత్త పాటించాలని అన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం డాక్టర్ సలహా మేరకు వ్యాక్సిన్ వాడుకోవాలని అన్నారు. విద్యార్థులకు బెడ్ షీట్లతో పాటు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. బీసీ హాస్టల్ వార్డెన్ కిరణ్‌కుమార్ ఉన్నారు.

## గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

*కోదాడ రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*



స్వంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామకంఠంలో ఉన్న పాత ఇల్లు, స్థలాలకు దస్తావేజు పేపర్లు ఉండకపోయినా ఇంటి నెంబర్ లేదా స్థలం ఉన్నా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీనికి గడువు అయిపోయిందని భాదపడాల్సిన అవసరం లేదన్నారు. ధరఖాస్తుదారులు తమ తమ ధరఖాస్తులను ధరఖాస్తు ఫామ్ నింపి ఆధార్, రేషన్ కార్డు జతపరచి ధరఖాస్తు చేసుకుంటే చాలన్నారు. గృహలక్ష్మి ధరఖాస్తు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3 వేల ఇళ్లు పూర్తి అయిన తరువాత రెండవ దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. దశల వారీగా అర్హులకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామన్నారు. అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు.

# పిహెచ్‌సిలో ఏఎన్‌ఎంల నిరసన

**చింతపల్లి,10ఆగస్టు,(ప్రభావార్త):**

విడుదల చేసిన ఏఎన్ఎంల నోటిఫికేషన్‌ను రద్దు చేసి ఎటువంటి పరీక్షలు లేకుండా రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ తెలంగాణ ఉమెన్ ఏఎన్ఎంవెల్ఫేర్ బోర్డు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 7రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం చింతపల్లి విటినగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో రెండవ ఏఎన్ఎంలు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామి ఇచ్చారని , మా ఆశలు నెరవేరలేదన్నారు.ఆరోగ్య ఉప కేంద్రాల లో 1వ ఏఎన్ఎంకి సమానంగా విధులు నిర్వహిస్తున్న తమను కాంట్రాక్టు, ఎన్‌హెచ్‌ఎంలు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందునుండి దాదాపుగా 20సంవత్సరాల సుదీర్ఘకాలం నుండి ఎంపిహెచ్‌ఏ(ఈ)లకు సమానంగా విధులు నిర్వహిస్తూసేవలు అందిస్తున్నామన్నారు. మాకు ఎలాంటి ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేకున్నా ఏదో ఒక రోజు రెగ్యులర్ చేస్తారని ఆశతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని అన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి,వ్యాధిగ్రస్తులకు దగ్గరగాఉండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిత్యం అందుబాటులో ఉండి సేవలందించామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండవ ఏఎన్ఎంలను ఎటువంటి పరీక్షలు లేకుండా వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో చింతపల్లి పిహెచ్‌సి ఏఎన్ఎంలురామలక్ష్మి, జ్యోతి, చంద్రరేఖ, సరస్వతి, విటినగర్ పిహెచ్‌సి ఏఎన్ఎంలు గాయత్రి, సరిత, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# డాక్ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**నల్లగొండ అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



గ్రామీణ డాక్ సేవకులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా వెట్టిచాకిరీ చేయించుకుంటుందని ఈ వెట్టి చాకిరీ నిర్మూలనను తొలగించి కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. 8 గంటల పనివిధానం కల్పిస్తూ పెన్షన్‌లతో కూడిన అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ జిడిఎస్‌లకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్స్యూరెన్స్ రూ. 5 లక్షలకు పెంచా లన్నారు. అనంతరం పోస్టల్ సూపరింటెండెంట్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్ సేవక్ యూనియన్ నాయకులు సత్తయ్య, దామోదర్‌రెడ్డి, రామస్వామి, ఆరేకంటి యాదయ్య, హరీష్, చందన, వాణి, కవిత, వెంకటయ్య, సత్యం, జానీ, శ్రీనివాస్, నాగేశ్వరరావు, అన్వర్‌పాషా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐకెపి వివోఏ

**....మృతదేహాన్ని సందర్శించిన సెర్ప్ సిబ్బంది**

**దేవరకొండ,10ఆగస్టు,(ప్రభావార్త):**

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఐకెపి వివోఏ పెద్ద వెంకన్న మృత దేహాన్ని సెర్ప్ సిబ్బంది గురువారం దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో సంద ర్శించారు. గుర్రంపూడ్ మండలం ఆ ములూరు గ్రామానికి చెందిన పెద్ద వెంకన్న అదే గ్రామ సంఘానికి వివోఏగా విధులు నిర్వహిస్తున్నారు.



ఈయన తన సొంత పనుల నిమత్తం బుధ వారం దేవరకొండ పట్టణానికి వచ్చి తిరిగి తన స్వగ్రామానికి సాయంత్రం 7:30కి ద్విచక్రవాహనంపై వెళుతుండగా, దేవరకొండ పట్టణంలో పోలీస్ స్టేషన్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కొండ మల్లేపల్లి నుండి వేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న దేవరకొండ, గుర్రంపూడ్, కొండ మల్లేపల్లి, పిఏపల్లి మండలాలకు చెందిన సెర్ప్ సిబ్బంది గురువారం ఆసుపత్రిలో మృత దేహాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. వెంకన్న సీనియర్ గ్రామసంఘు వివోఏ కావడంతో పాటు ఒక మిత్రునిగా ఆయనతో పంచుకున్న సమయాన్ని ఎన్న టికీ మర్చిపోలేమని ఈ సంద ర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగ వంతుడిని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఏపిఎంలు వి.యాదయ్య, బి.చంద్రశేఖర్,బి.శ్రీనివాస్,డవి.మైశేశ్వరరావు, సిసిలు జి.శ్రీను,పి.ఇద్దయ్య, బి.లింగయ్య, సిబిఓ ఆడిటర్ కె.సత్తయ్య, విఓఏలు ఎం.రామదాసు, రాజు, తదితరులు ఉన్నారు.

# కల్లుగీత పారిశ్రామిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**గుర్రంపోడ్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వెంపటి రామ నర్సయ్య తెలిపారు. అధ్యక్షునిగా గోనివెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు పందుల పున్నయ్య గౌడ్, కార్యదర్శి బోయపల్లి సైదయ్య, కార్యవర్గ సభ్యులుగా బండమీది రమేష్, పులకరం యాదయ్య, నాగార్జున, అయితగోని రాములు, బలుగూరి అంజయ్య, జానకి రాములును ఎన్నుకున్నారు.

# రైతుబాంధవుడు ప్రధాని నరేంద్రమోదీ

**...గోలి మధుసూదన్‌రెడ్డి**

**చింతపల్లి,10ఆగస్టు,(ప్రభావార్త):**

రైతుబాంధవుడు ప్రధాని నరేంద్రమోదీ అని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు ,కేరళ ఇంచార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు.నరేంద్రమోడి ప్రవేశ పెట్టిన పథకాలు రైతులు లబ్ది పొందుతున్నారా లేదా అనే విషయా లను తెలుసుకోవడం కోసం ఆయన గురువారం మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల రైతులను కలిసి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నడూలేని విధంగా రైతలకోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందిస్తూ ఉన్న రైతుబాంధవుడు నరేంద్ర మోదీ పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎరువు లకు సబ్సిడి, సమాన్‌నిధి ద్వారా సంవత్సరానికి మూడువిడతలవారిగా6వేల రూపా యలను రైతులకు సహాయం అందిస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. అదేవిధంగా రైతుల బాగు కోసం నరేంద్రమోడి పంట పసల్ భీమా యోజన రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిపూర్తి స్థాయిలో



ఇంప్లిమెంట్ చేయించారని తెలిపారు. భూసార పరీక్షలునిర్వహించి సాహిల్ కార్డులు జారీ చేసి రైతులను ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని రైతులు కోరుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెనమోని రాములు,మండల ఉపాధ్య క్షులు గోడుగు శ్రీనివాస్ యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మంగులాల్ నాయక్, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# ఘర్షణకు దారి తీసిన ధర్నాలు

**గుర్రంపోడ్, ఆగస్టు 10, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండలం పరిధిలో గల పాల్వాయి గ్రామంలో గురువారం తీవ్రమైన ఘర్షణ జరిగింది. గత కొన్ని రోజుల క్రితం నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలానికి కలవాలని కొందరు మరికొందరు పాల్వాయి గ్రామాన్ని మండలం చేయాలని పోటాపోటీ టెంట్లు వేసి ధర్నాలు చేయడం జరిగింది. సమయంలో గ్రామ సెక్రటరీకి అప్లికేషన్ ఇచ్చే సమయంలో ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగారు. అదే సమయంలో మండల పోలీస్ శాఖ నుండి అధి కారులు వచ్చి ఎలాంటి అవాంఛనీయ మైన సంఘటన జరగ కుండా చర్యలు తీసుకున్నారు.



# దళితులపై దాడులను అరికట్టాలి

**నల్లగొండ అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య పిలుపునిచ్చారు. హైదరాబాద్ మలక్‌పేటకు చెందిన ఎంఐఎం పార్టీ నాయకుడు ఫారూఖ్, అతడి అనుచరులు విజయ్ భార్యను వేధిస్తున్నారని విజయ్ తన భార్యతో కలిసి మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేయగా పోలీసులు కేసు విషయంలో ఎంఐఎం నాయకుల ఒత్తిడితో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సోలంకి విజయ్ అనే దళిత యువకుడిపై గత పది రోజుల కింద ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ఇందుకు నిరసనగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ధర్నాకు వెళ్లిన ఎస్సీ మోర్చా నాయకులు కొప్పు భాషను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు ధర్నా చేసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వానికి, ఎంఐఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసోజు యాదగిరిచారి, విద్యాసాగర్, బాకి నర్సింహ, దేవేందర్, నరేందర్, ప్రమోద్‌కుమార్, రుక్మాగౌడ్, గాలి శ్రీనివాస్, ఏరుకొండ హరి, భాషపాక కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హయాంలో పల్లెల సమగ్రాభివృద్ధి

**చిట్యాల రూరల్, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెల సమగ్రాభివృద్ధి సాధ్యపడిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో రూ. 15 లక్షలు, ఆరెగూడెం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురుగు కాలువలు, నిర్మాణ పనులు, అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కేంద్రం నుండి మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామం వరకు రూ. 3.23 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బిటి రోడ్డు పనుల శిలాఫలకాలను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని వార్డులలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. రైతుబంధు, ఫించన్లు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి వస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, బిటి రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కెసిఆర్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి గౌడ్, ఎంఏసి చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్‌లు మర్రి జలంధర్‌రెడ్డి, ఆరూరి లాలమ్మ స్వామి, కక్కిరేణి బొందయ్య, ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్యయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, ఉపసర్పంచ్‌లు నూతి సత్యశ్రీ వెంకటేష్, సప్పిడి విజయలక్ష్మారెడ్డి, బాతరాజు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కర్నాటి మల్లారెడ్డి, చింతకింది తిరుమలయ్య, గుండె రమేష్, రాచకొండ కిష్టయ్య, జనగాం నర్సింహ, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొలను సతీష్‌గౌడ్, ఉప్పర బోయిన స్వామి, మారగోని శివశంకర్‌గౌడ్, ముద్దసాని వెంకటరమణారెడ్డి, తుమ్మల నాగరాజురెడ్డి, రత్నం నర్సింహ, చెరుకుపల్లి మహేష్, పొట్లపల్లి స్వామి, పంతంగి మదనాచారి, యాకారి నరేందర్, మోకిడి వినయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.






## ఎన్ఐఎస్ కబడ్డి కోచ్‌గా సాయి ఎంపిక

**నకిరేకల్, ఆగస్ట్ 10 (ప్రభాతవార్త) :**




స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డి శిక్షకుల క్యాంప్‌కి నకిరేకల్‌కు చెందిన సాయిరాం ఎంపికై శిక్షణ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు గురువారం విలేకరులకు తెలిపారు. స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు బెంగుళూరులో నిర్వహించిన కబడ్డి స్పోర్ట్స్ కోచింగ్ కోర్స్ చదివి కబడ్డి ఆటలో సాధన చేసి ఆట యొక్క స్కిల్స్, నైపుణ్యాలు, ఫిట్నెస్‌కు సంబంధించిన అనేక మెళుకువలు నేర్చుకున్నారని, ధృవపత్రం కూడా పొందినట్లు జోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ హుజన్ జాని తెలిపారు. వ్యాయామ విద్యను పూర్తి చేసిన సాయి ఇప్పటి నుండి కబడ్డి కోచ్‌గా వ్యవహరించవచ్చని, కబడ్డి మీద మక్కువతోనే ఈ కోర్సు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సాయిని అభినందించారు.

# గృహ లక్ష్మీ పథకం అస్తవ్యస్తం : గాండ్ల రవి

**బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**

గృహ లక్ష్మీ పథకం అస్తవ్యస్తంగా ఉందని, దీంతో దరఖాస్తుదారులకు అయోమయంలో పడి పడరాని పాట్లు పడుతున్నారని జిల్లా యువజన సంఘాల నాయకులు గాండ్ల రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకంకు పారదర్శకత లేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. డబుల్ బెడ్ రూం పథకం పాతరేసి కొత్త గృహ లక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం వెనుక కేవలం ఎన్నికల ముందు రాజకీయ లబ్ది కోసమేనన్నారు. ప్రభుత్వంకు ఆదాయం వచ్చే మద్యం పాలసీకి 15 రోజుల గడువు ఇచ్చిన సర్కార్ ప్రజల గృహ నిర్మాణం కోసం దరఖాస్తులకు కేవలం 4 రోజులు మాత్రమే అనుమతించడం దారుణమన్నారు. డ్రైవింగ్ లైసెన్సుల పేరుతో గ్రామాల్లో పోటీ పడి మరీ టెంట్లు వేసి దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు ఇప్పుడు గృహ లక్ష్మీ పథకంకు ఎందుకు ధరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు. కనీసం ధరఖాస్తు ఫారాలు స్వీకరించేందుకు తహశీల్దార్ కార్యాలయంలో కనీసం హెల్ప్‌లైన్ కూడా పెట్టక పోవడం దారుణమన్నారు. అధికారులు ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను తీసుకుని పక్కన పెట్టడం తప్పా తిరిగి ఎలాంటి రశీదు ఇవ్వడం లేదన్నారు. ఏ ఆధారం లేకుండా చేయడంలో మతలాబు ఏమిటన్నారు. మొదటి విడతలో పరిశీలన జరిపే ధరఖాస్తులకు మరింత గడువు ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న వారికి రశీదు కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



## బోనాల పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

**నకిరేకల్, ఆగస్ట్ 10 (ప్రభాతవార్త) :**



బోనాల పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. నకిరేకల్ మండలం నోముల గ్రామంలో గురువారం నిర్వహించిన ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలలో ఆమె పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బోనం సమర్పించి మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సామ బాలమ్మ, సామ రవీందర్‌రెడ్డి, రమేష్, సంతోష్, రఘు, శ్రీధర్, వినయ, లింగారెడ్డి, జాన్, మహేష్, చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి తోడ్పాటు

**బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో హైదరాబాద్ వాసులు లింగ ఉమారాణి-లింగ శ్రీనివాస్‌రావు దంపతులు తమ సొంత ఖర్చులతో నూతన అన్న ప్రసాద భవన నిర్మాణంకు సమకూర్చిన 1.12 లక్షలతో చేపట్టిన నిర్మాణ పనులను గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచు అరిగె సుదర్శన్, ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్ కుమార్ గుప్త, సోము రమేష్ కురుమ, డబ్ల్యు బ్రాకర్ రాజేశ్వర్, ఇఒ నరేందర్ ఒడ్డి, పురోహితులు యలమంచి రాజశేఖర్ శర్మ, అర్చకులు సముద్రాల శ్రీనాధాచార్యులు, కొనరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, వార్డు సభ్యులు పి.సతీష్, లక్ష్మణ్, పూస జంగీర్, చెరుకు కుమార్, తమ్మలి ఇస్తారి, రాజు, దాతలు కోడం స్వామి, జంగ భిక్షపతి, కుంభ అంజయ్య, మద్ది లక్ష్మయ్య, చింతల సుమంత్‌రెడ్డి, మెరుగు లక్ష్మీనారాయణ, జంగ అశోక్ తదితరులున్నారు.



## ఎస్సైగా సెలెక్ట్ అవడంపట్ల అభినందన

**నార్కట్‌పల్లి, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**




మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన మిడిదొడ్డి మనీషా ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై రిక్రూట్‌మెంట్ ఫలితాలలో సెలెక్ట్ అయినందుకు రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు రమేష్, నాయకులు రాధారపు అంజయ్య, మాసంపల్లి యాదగిరి, పోతుగంటి యాదయ్య, నానంచర్ల పరమేష్ తదితరులు ఆమె శాఉలవాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి బలవన్మరణం

**చిట్యాల రూరల్, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**



ఉరి వేసుకుని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పొట్లపల్లి సత్తయ్యగౌడ్(63) గత కొద్ది రోజులుగా మానసిక ఆ ందోళన చెందుతూ మద్యానికి బానిసయ్యాడు. గురువారం ఉదయం ఇంట్లో నుండి వెళ్లి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. స్థానిక రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య దుర్గమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని పెద్ద కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**చిట్యాల, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందజేయాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ నాయకులు చికిలంమెట్ల అశోక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి కాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కేటాయింపులు చేయని రెడీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, తొమ్మిదేళ్లు గడిచినా పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బడుగు బలహీన వర్గాల పేదల డిమాండ్‌కు మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టారని తెలిపారు. ఈ ధర్నాకు బడుగు బలహీన వర్గాల పేదలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నాకు జరిగిన అన్యాయానికి కారకులు ఎవరు?







## 10వ తరగతి విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ ఆవేదన

## గాంధీ స్కూల్ విద్యార్థికి రీకౌంటింగ్‌లో 10 జిపిఎ

**చండూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :** స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన గొలనుకొండ శ్రవణ్ రేగట్ట గ్రామంలో ఒక నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి వెంకన్న తన కుమారుడి తెలివితేటలను గుర్తించి ప్రైవేట్ పాఠశాలలో చదివిసే్త మంచి మార్కులు వస్తాయన్న ఉద్దేశ్యంతో గాంధీజి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చేర్పించాడు. మార్చి 2023లో జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో శ్రవణ్ 9.8 గ్రేడ్ పాయింట్లను సాధించాడు. ఎప్పుడూ స్కూల్ టాపర్‌గా ఉండే శ్రవణ్ 10 గ్రేడింగ్ పాయింట్లు రాకపోవడమేమిటని గమనించిన పాఠశాల యాజమాన్యం విద్యార్థికి తెలుగులో 10 పాయింట్స్‌కు 9 పాయింట్స్ ఎలా వచ్చాయని రీకౌటి ంగ్‌కై బోర్డ్ ఆఫ్ ఎస్‌ఎస్‌సికి ధరఖాస్తు చేసుకున్నారు. అట్టి రీకౌంటింగ్ సమాధాన పత్రము జీరాక్స్ కాపీ బుధవారం సాయంత్రం రాగా అది తెరిచి చూసే సరికి తెలుగులో పార్ట్‌బి-ఎలో 60 మార్కులకు 57 మార్కులుగా, పార్ట్-బిలో 20 మార్కులకు 19 మార్కులు మొత్తం మార్కులు 66 అని ఉంది. మొత్తం మార్కులు 76కు బదులు 66 మార్కులుగా వేశాము, నీ మార్కులు 76 ఇంటర్నరల్ మార్కులు కలుపుకుని 96 మార్కులతో 10 జిపిఎ సాధించావని మెమోను, లెటర్‌ను పంపించారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా విద్యార్థి పలు ఉన్నత విద్యాశాఖ అవకాశాలను కోల్పోయాడని, ఇందుకు ఎవరు భాద్యత వహిస్తారని పలువురు గ్రామ ప్రజలు, విద్యార్థి కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. కాగా గురువారం గాంధీజి విద్యా సంస్థలో అభినందన కార్యక్రమం నిర్వహించి శ్రవణ్‌ను శాలువా, జ్ఞాపికలతో విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలివైన విద్యార్థిని గొలనుకొండ శ్రవణ్ ఈ రోజు అన్ని అవకాశాలు కోల్పోయాడని ఇటువంటి పొరపాట్లు జరగకుండా విద్యాశాఖ

# గిరిజన సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ:ఎమ్మెల్యే రవిందర్‌కుమార్

**పెద్దఅడిశర్లపల్లి, ఆగష్టు10, ప్రభాతవార్త:**

గిరిజనుల సంప్రదాయానికి ప్రతీకగా తండాలో ఘనంగా నిర్వహించే పండుగ తీజ్ పండుగ అని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు.గురువారం నాడు మండలంలోని చింతల్‌తండా గ్రామంలో జరుగుతున్న తీజ్ పండుగకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువతులు,మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ 9 రోజులు జరుపుకునే తీజ్ ప ండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం చాలా ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్,బిఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,ఎంపిటీసీల ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బన్సిలాల్,బిఆర్‌ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచ్ రమావత్ శ్రీను,ఎంపిటీసీ సుజాతహన్మ, శ్రీనివాస్‌రెడ్డి,శ్రీను,చందు,నగేష్,ఉషెన్,దేవోజీ తదితరులు పాల్గొన్నారు.



## రెగ్యూలరైజేషన్ ప్రొసీడింగ్స్ అందజేత

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**

విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్‌లకు రి అలా ట్మెంట్ ఆర్డర్స్,జూనియర్ పంచాయతి కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ప్రొసి డింగ్స్‌ను నల్లగొండలో గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిరు మర్తి లింగ య్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్, నోముల భగత్, కూసు కుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నలబోతు బాస్కర్‌రావు, రవీంద్రకుమార్, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జిల్లా ఎస్పి అపూర్వరావు, ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సిం హ్మరెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డిలు పాల్గొన్నారు



# నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

**చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 9వ వార్డుల్లో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కాగా అంతకు ముందు స్థానిక చెరువు వద్ద ఉన్న స్మశాన వాటికలో అభివృద్ధి పనులను చేపట్టడం కోసం వచ్చిన ఎమ్మెల్యే అక్కడ అసంపూర్తిగా ఉన్న పనులు, ఏర్పాట్లపై అధికారులపై మండిపడ్డారు. అక్కడి నుంచి వార్డుల్లో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలగోని నాగేష్ కుటుంబ సభ్యులను పరమార్శించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్, సుల్తాన్ రాజు, కొరగోని లింగస్వామి, బత్తుల స్వామి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఊడుగు రమేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.



# అటవీ హక్కు పత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** అటవీ భూముల్లో ప్రజా అవసరాల కోసం నిర్మాణాలు చేపడితే అందుకు బదులుగా ప్రత్యామ్నాయంగా నిబంధనలు అనుసరించి వేరేచోట భూకేటాయింపు, అటవీ యాజమాన్య హక్కు పత్రాలు అందజేసేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి కమిటి సమావేశం నిర్వహించి అటవీ భూముల్లో సాగునీటిశాఖ ఎత్తిపోతల పథకాలు, ఫైబర్ నెట్‌వర్క్, హెలిప్యాడ్ ఏర్పాటు ఇతర పనుల విషయంపై చర్చించి అటవీ చట్టాలు, నిబంధనలు అనుసరించి అందుకు అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా అడవి పెంచేందుకు భూ కేటాయింపు, అటవీహక్కు పత్రాలు అందచేసే విషయంపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎస్.పి. అపూర్వరావు, డిఎఫ్ఓ రాంబాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ పట్టణంలో గొల్లగూడలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఇంకా చేపట్టవలసిన మౌలిక వసతులుపై జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం కల్పించవలసివుందని అధికారులు వివరించారు. మౌలిక సదుపాయాలు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పి.డి. రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా సంజీవరెడ్డి

**-ఆదేశాలు జారీ చేసిన పిఐసిసి జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్**



**భువనగిరి ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అన్నం సంజీవరెడ్డిని నియమిస్తున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన సంజీవరెడ్డి 1978 సంవత్సరంలో రాజకీయాల్లోకి అరంగేట్రం చేశారు. అప్పట్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డికి ప్రధాన అనుచరుడిగా కొనసాగారు. 1978 నుంచ ఆయన రామన్నపేట నియోజకవర్గం కన్వీనర్‌గా అసైన్డ్ మెంబర్‌గా ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ తోపాటు పిసి మెంబర్‌గా పనిచేశారు. వివాద రహితుడిగా పేరు ఉన్నది. 2018 ఎన్నికలకు ఒక నెల రోజుల ముందు బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ఆయన ఎన్నికలు ముగిసిన రెండు నెలల తర్వాత భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి అధ్యక్ష పదవికి చాలామంది పోటీపడ్డ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం సంజీవరెడ్డిని డిసిసి అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని యాదాద్రి జిల్లాలో బలోపేతం చేసి కార్యకర్తలకు భరోసా కల్పించి, రానున్న ఎన్నికల్లో పార్లమెంటు భువనగిరి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అందరిని కలుపుకొని పోతానని తెలిపారు.

# మానవీయ కోణంలో సిఎం కేసిఆర్ పాలన



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సహాయకులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ విద్యార్హతను బట్టి వివిధ శాఖలకు కేటాయింపు ఉత్తర్వులు, నాలుగ సంవత్సరాలు ప్రొబేషనరీ పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 4గా నియామక ఉత్తర్వులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి అందచేశారు. గురువారం గుండగోని మైసయ్య కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.చంద్రశేఖర్‌రావు మానవీయ కోణంలో పరిపాలన సాగిస్తున్నారని అందుకు నిదర్శనంగా గ్రామ సహాయకులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ విద్యార్హతను బట్టి వివిధ శాఖల్లో లాస్ట్ గ్రేడ్ సర్వీస్, రికార్డు సహాయకులు లేదా సమానమైనది జూనియర్ సహాయకులు లేదా సమానమైన పోస్టులో వివిధ శాఖల్లో కేటాయిస్తూ జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 81 జారీ చేసినట్లు జూనియర్‌పంచాయతీ కార్యదర్శులు 4 సంవత్సరాలు పూర్తి చేసిన వారని రెగ్యులర్ చేస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించి జీవితాల్లా వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ధన్యవాదాలు తెలిపేలా సమాజానికి ఉపయోగపడేలా, తమకు కేటాయించిన శాఖలో బాధ్యతగా పని చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో దేశంలోనే ముందు ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి రహదారులు, భవనాలు నిర్మాణం కాదు ప్రతి పేద వారు చిరునవ్వుతో జీవించడమే అభివృద్ధి అని ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యుత్‌శాఖలో ఔట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్న వేల మందిని రెగ్యులర్ చేశారన్నారు. అడిగిన దానికంటే ఎక్కువగానే చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ మంచి పని చేసినా కొంత మంది చెడగొట్టే వాళ్ళు ఉంటారు. ఇది దౌర్భాగ్యం. గ్రామపంచాయతీ కార్యదర్శి చిత్తశుద్ధితో పనిచేసి పల్లెలను అందంగా తీర్చిదిద్దారు. ఇవ్వాళ వాళ్ళను అందరిని శాశ్వత ఉద్యోగులుగా మార్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతమైన ప్రాజెక్టు, ప్రపంచంలో ఎవ్వరూ చేయని సాహసం కాళేశ్వరం ప్రాజెక్టు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రేయింబవళ్ళు కష్టపడి పూర్తి చేశారు. తెలంగాణలో అన్ని వర్గాలు, అన్ని కులాలు వాళ్ళు సంతోషంగా ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో 61 సంవత్సరాల లోపు ఉన్న 620 మందికి నల్లగొండ జిల్లాకు కేటాయిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఇందులో ఇతరజిల్లా నిజామాబాద్ నుండి 7గురు రికార్డు అసిస్టెంట్ క్యాడర్‌లో జిల్లాకు కేటాయించారు. జిల్లా నుండి జూనియర్ సహాయకులుగా 15 మందిని మేడ్చెల్ మల్కాజ్‌గిరికి, వార్డ్ ఆఫీసర్‌గా 6గురిని రంగారెడ్డి జిల్లాకు కేటాయించారు. జూనియర్ సహాయకులుగా 393 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 4 సంవత్సరాలు పూర్తి చేసిన వారు ఉన్నారు. గురువారం 15మందికి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్4గా ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రవీంద్రకుమార్, భాస్కర్‌రావు, ఎస్.పి. అపూర్వరావు, ఉన్నత విద్యా మండలి సభ్యులు, ఒంటెద్దు నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్, సైదిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి ఆగస్ట్ 10 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని బతికించుకోవడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జాతీయ చేనేత దినోత్సవంలో భాగంగా తేది 07.8.2023 నుండి 14.08.2023 వరకు చేనేత వారోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా తేది 10.08.2023 గురువారం నల్లగొండ జిల్లాలో స్థానిక పద్మనగర్ కాలనీ యందు చేనేత వారోత్సవాలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ పథకాలను వివరించి, జాతీయ చేనేత దినోత్సవం రోజున మంత్రి తారకరామారావు ప్రకటించిన పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, స్థానిక కౌన్సిలర్ ధనలక్ష్మి వెంకన్న, కర్నాటి యాదగిరి, పున్న గణేష్, పొట్టబత్తుల సత్యనారాయణ, జెల్ల బిక్షం, మిర్యాలయాదగిరి, గంజి మురళి, సహాయసంచాలకులు ద్వారక్, అభివృద్ధి అధికారి జాజుల రంజిత్, ఏడిఓలు గీతారాణి, గోపాల్, చేనేత శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓబిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఆకటి సైదులు

**నల్లగొండటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షునిగా కనగల్ మండలానికి చెందిన ఆకటి సైదులు నియమితులయా ్య రు. ఈ మేరకు గురువారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ఓబిసి జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లపల్లి పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఓబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశాల మేరకు నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షునిగా ఆకటి సైదులును నియమించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ఓబిసి సెల్ కమిటి శ్రేణులంతాపార్టీ పటిష్టత కోసం పని చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో కాం గ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్, నాయకులు అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, చర్లపల్లి గౌతమ్,పుట్ట చందు, గౌని నరేష్, పాలకూరి సైదులు, కుంటిగోర్ల కృష్ణ,



సందీప్, పుల్లెంల మహేష్‌గౌడ్, గుండబోయిన రాంబాబు, అనుమల నరేందర్, ఎండి.నజీర్, కొండేటి సందీప్‌రెడ్డి, రాయల వెంకన్న, పొలగోనిసైదులు, వంగాల అనిల్‌రెడ్డి, కప్పి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ ఏర్పాటుకు భూముల పరిశీలన




**ప్రభాతవార్త, సూర్యాపేట**

సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేయనున్న ఆటోనగర్‌కు గురువారం భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంకట్రావ్ సూచనల మేరకు ఇమాంపేట, చివ్వెంల మండలం ఉండ్రుగొండలో ప్రభుత్వ, పట్టా భూమి, అసైన్డ్ భూములను రాష్ట్ర ఐఐసి జనరల్ మేనేజర్ శారద, అధికారులు సుమారు 102 ఎకరాల భూమిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ భూముల హద్దులపై వివరించారు. ఆటోనగర్ ఏర్పాటుతో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్(ఐఐసి) భూమిని కేటాయించాల్సి ఉందని ఇందులో 33.24 కుంటల ప్రభుత్వ భూమిని ఐఐసికి స్వాధీనం చేయడం జరిగిందన్నారు. మరో 69 ఎకరాలు ల్యాండ్ ఎక్విడేషన్ చేయాల్సి ఉందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శ్యాంసుందర్‌రెడ్డి, రంగారావు, ల్యాండ్ రికార్డ్స్ఎడి నాగేందర్, జిల్లా మేనేజర్ నాగరాజు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

## లంబాడీలందరూ సంప్రదాయాలను కాపాడాలి



**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త :** తీజ్‌పండుగ గిరిజన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. గురువారం మండలంలోని జానిగానితండా గ్రామంలో తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులందరూ ఎల్లప్పుడూ తమ సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజన యువతులు తమ సంస్కృతికి సంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో తీజ్ ప్రధానమైనదని అన్నారు. తమ తెగలోని అవివాహిత యువతులు అనవాయితీగా ఎంతో ప్రత్యేకంగా ఈపండుగను జరుపుకుంటుండడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం యువతులు రంగుల రంగుల దుస్తులతో అలంకరించుకుని మొలకల బుట్టలు తలపై పెట్టుకుని నృత్యాలతో వాడవాడలా తిరిగారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పసునూరి యుగేందర్ రెడ్డి, సర్పంచ్ రమావత్ రమేష్ నాయక్, కిషన్, సరిరాం బావోజీ, శంకర్, కోట్యా, లక్క, శ్రీను, రవి, మోత్యా, యువతులు, మహిళలు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాలువ నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి: బిజెపి



<u>మిర్యాలగూడ క్రైం, అగస్టు 10 ప్రభాతవార్త</u>

నాగార్జునసాగర్ అయకట్టుకు నీటి విడుదలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర బిజెపి నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో ఎన్ఎస్‌పి ఈఈ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం అయన మాట్లాడుతూ ఎడమకాలువ పరిధిలో రైతులు ముందస్తు నార్లు పోసుకున్నారని, సాగు నీటిని విడుదల పట్ల తీవ్ర అందోళన చెందుతున్నారన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టలేక పోసిన నార్లను కాపాడుకోలేక దిక్కుతోచనిస్థితిలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జాతీయ క్యావర్గ సభ్యులు గోలి మధుసూధన్‌రెడ్డి బిజెపి నాయకులు కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, ఎడ్ల రమేష్, భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, అమిరెడ్డి రామచంద్రారెడ్డి, దొండపాటి వెంకట్‌రెడ్డి, బి.జానకిరాంరెడ్డి, కొండేటి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ అధ్వర్యంలో గర్భిణీలకు అరోగ్య పరీక్షలు



<u>మిర్యాలగూడ రూరల్, అగస్టు 10 ప్రభాతవార్త</u>

జిల్లా కలెక్టర్ అదేశానుసారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో గురువారం ఉపఅరోగ్య కేంద్రంలో మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అధ్వర్యంలో 30మంది గర్భిణీలకు డాక్టర్ లక్ష్మిప్రసన్న అరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమశాఖ నుండి అరోగ్యలక్ష్మి భోజనం అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిబిడ్డ క్షేమం కోసం పాటించాల్సిన అరోగ్య సూత్రాలతో పాటు అహార నియమాలను సూచించారు. పౌష్టికాహరాంతోనే సంపూర్ణ అరోగ్యం లభిస్తుందని,.గర్భిణీలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు తాగించాలని, అ పాలలో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, వార్డు కౌన్సిలర్లు కుర్రా చైతన్య, ఫర్జనా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు చిలిపిరెడ్డి పద్మ, లీలాకుమారి, మాధవి, రేవతి, పిహెచ్ఎన్ పూలమ్మ, హెల్త్‌సూపర్‌వైజర్లు కవిత, అంగన్‌వాడీ టీచర్లు శారద, రాణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్అర్ అధ్వర్యంలో పల్లెనిద్ర

## -గిరిజనులను మోసం చేసిన బిఅర్ఎస్ ప్రభుత్వం



<u>మిర్యాలగూడ రూరల్, అగస్టు 10 ప్రభాతవార్త</u>

ప్రపంచ జాతీయ అదివాసి దినోత్సవం సందర్భంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అదేశానుసారం సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) దామరచర్ల మండలంలోని పుట్టలగడ్డ, గణేష్‌పహాడ్ తండాలకు వెళ్లి తండాల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం తండాల అభివృద్ధికి ఎంతో పాటుపడుతుందన్నారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వకుండా బిఅర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తండలో బిఎల్అర్, కాంగ్రెస్ నాయకులు భోజనం చేశారు. అదే విధంగా మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) పిలుపు మేరకు మిర్యాలగూడ మండలం జాలుబావితండాలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బసయ్యగౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్, రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు జోష్‌గౌడ్, సర్పంచ్ పద్మబాలునాయక్, మాజీ ఎంపిటిసి దేశ్యానాయక్, చిలుకల శ్రీను, రాము, వెంకట్రామ్, కృష్ణ, కోటేష్, మోహన్, శ్రీను, మేరానాయక్, నగేష్, సైదానాయక్, సాయినాయక్, అఖిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్



<u>కట్టంగూర్, అగస్టు 10 ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం వరద గ్రామానికి చెందిన మంగదుడ్ల శ్రీనివాస్‌యాదవ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 18శాతం ఉన్న యాదవులు యాదవ ఉపకులాల అభివృద్ది కోసం వెనుకబడి ఉన్న యాదవజాతిలోని విద్యార్థులకు విద్యా అవకాశాన్ని కల్పించేందుకు. యాదవ జాతి అభ్యున్నతి కోసం వెంకట్‌యాదవ్ నాయకత్వంలో మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన వెంకట్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు బాలరాజుయాదవ్, న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నోముల సైదులు, జిల్లా కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: హరిశంకర్ గౌడ్



<u>మోటకొండూరు ప్రభాతవార్త:</u>

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు గురువారం మండల పరిధిలోని తెర్యాల, అమ్మనబోలు, మాటూర్, ఇక్కూర్తి దిలావర్ పూర్ గ్రామాలలో బీజేపీ పార్టీని బూత్ స్థాయిలో పటిష్టపరచడం కోసం ముఖ్య నాయకులు, కార్యకర్తలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని, మాట్లాడుతూ.. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కంకణబద్దులై పని చేయాలని కోరారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా అన్ని వర్గాల ప్రజల సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు దగ్గర్లోనే ఉన్నాయని, ఈ నాలుగు నెలల పాటు బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల బీజేపీ అధ్యక్షులు జొరుక ఎల్లేష్ ముదిరాజ్, జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బైరపాక స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గంగారపు నరేష్, సీనియర్ నాయకులు బలగాని ముత్యాలు గౌడ్, బూత్ అధ్యక్షులు కొలనుపాక దుర్గయ్య, బొంగు వెంకటేష్, మల్లం కృష్ణ గౌడ్, బొడ్డు వీరమల్లేష్, నల్లమాస సాయిలు గౌడ్, కట్కమెజు మహేష్ చారి, సీస సత్యనారాయణ గౌడ్, బైరపాక ఉప్పలయ్య, దండు ఉపేందర్, గవ్వల గణేశ్, చామకూర సిద్దారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల చేయాలి: సీపీఎం

<u>ఆలేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:</u>



ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల చేయాలని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు అన్నారు. గురువారం స్థానిక ఏసీరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో సీపీఎం ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు కొనసాగిస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత శాసనసభ ఎన్నికలకు ముందు ఈ ప్రాంత బహిరంగ సభలోనే ప్రకటించారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణం నాలుగు సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి కాలేదని వెంటనే 100శాతం నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీఐటీయు మండల కన్వీనర్ మోడీ, రమేష్, సీపీఎం మండల నాయకులు నల్లమాస తులసయ్య, గణగాని మల్లేష్, పిక్క గణేష్, చెన్న రాజేష్, జాలపు లక్ష్మీ, యాదగిరి, కేతావత్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ మీటర్లు అందజేత

<u>ఆలేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు కరెంట్ మీటర్లును ఏడి సూర్యనాయక్ గురువారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ పరిధిలోని 64 మంది లబ్దిదారులకు కరెంట్ మీటర్లును పంపిణీ చేశామని త్వరలోనే మీటర్ కనెక్షన్ పనులు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, లైన్‌మెన్‌లు యాదగిరి, బాస్కర్, డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తిని శిక్షించాలి

<u>ఆలేరు, ఆగస్టు 10, ప్రభాతవార్త:</u>

తన కూతురు జెట్టా స్వాతిని ప్రేమ పేరుతో మోసం చేయడంతోనే ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. బహదూర్ పేటకు చెందిన అమ్మాయి తల్లిదండ్రులు జెట్టా వెంకటేష్, ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీనుకు పిర్యాదు చేశారు. అనంతరం తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం కుర్ల శ్రీదర్ అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి తన కూతురును ప్రేమిచాలని వత్తిళ్లకు గురి చేసాడని లేకపోతే చంపేస్తా అని బెదిరింపులకు గురిచేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో మోసం చేసి ఇటీవల వేరే అమ్మాయిని ఎలా వివాహం చేసుకున్నావని నిలదీయడంతో ఫోటోలు బయటపెడుతానని బ్లాక్ మెయిల్ చేసాడని అన్నారు. దాంతో శనివారం మధ్యాహ్నం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని చికిత్స పొందుతూ బుదవారం చనిపోయిందని పిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. పిర్యాదు తీసుకున్న ఎస్ఐ వెంకటశ్రీను కేసు నమోతు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

గ్రామీణ తపాలా ఉద్యయగుల సమస్యలు పరిష్కరించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ జెఏసి ఆలిండియా కమిటీ పిలుపు మేరకు గురువారం పోస్టల్ డివిజన్ కార్యాలయం ముందు గ్రామీణ డాక్ సేవకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిడిఎస్ జెఏసి డివిజన్ కన్వీనర్ జి. నాగరాజు, పిజెపిఎ చైర్మన్ రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా వెట్టిచాకిరీ చేయించుకుంటుందని ఈ వెట్టి చాకిరీ నిర్మూలనను తొలగించి కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలన్నారు. 8 గంటల పనివిధానం కల్పిస్తూ పెన్షన్‌లతో కూడిన అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ జిడిఎస్‌లకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్





ఇన్స్యూరెన్స రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. అనంతరం పోస్టల్ సూపరింటెండెంట్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగయ్య, కరుణాకర్, చలిగంటి పుల్లయ్య, దివ్య, మంగ్త, సందీప్, గోపి, మల్లారెడ్డి, రమేష్, సంతోష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# యువతకు నిరాశ మిగిల్చిన ప్రభుత్వం

**ప్రభాతవార్త, సూర్యాపేట**

బంగారు తెలంగాణ కల సాకారమవుతుందని భావించిన యువతకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని, కొండంత ఆశతో ఉద్యోగాలకై ఎదురు చూస్తున్న యువతను నైరాశ్యంలో పడేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చివ్వెంల మండలం రోళ్లబండ తండాకు చెందిన బానోతు మహేందర్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారికి దామోదర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అధైర్యపడవద్దని, జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని వర్గాల



ప్రజలు బిఆర్ఎస్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని అధికారం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ ఆలేటి మాణిక్య ం, నర్సింహ, నరేష్, శరత్, అరుణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల చిత్రపటాలకు రేషన్ డీలర్ల పాలాభిషేకం

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండలంలోని గ్రామాల్లో ప్రజా పంపిణీ రేషన్ డీలర్లకు కమీషన్ రెండు రెట్లు పెంచినందుకు గాను ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ లక్ష్మి గోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల శ్రమను గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ తమ కమీషన్ పెంచడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పథకాలకు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న తమను గుర్తించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు జెర్రిపోతుల శ్రీను, ఒగ్గు సుగుణ, రాంబ్రహ్మం, వెంకన్న, రాజు, రమ్య, విజయలక్ష్మి, అలివేలు, స్రవంతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలి

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఉమ్మడి పౌరస్మృతి - మణిపూర్ పరిణామాలు - బిజెపి ప్రభుత్వ విధానాలు అనే అంశంపై ఈ నెల 12న జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆవాజ్ నాయకులు, ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒ కే పాలసీ, ఒకే మతం అంటూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దోపిడి, వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందన్నారు. సోదరభావంతో మెలుగుతున్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి పేరుతో చీలికలు తెచ్చే కుతంత్రాలకు పూనుకుంటుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు



అవుతున్నా దేశంలో నేటికీ ఆర్థిక అసమానతలు అంతరించలేదన్నారు. నేటికీ సామాజిక వివక్ష తొలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక లౌకికవాదులు, మహిళలు, యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాన్నారు. ఈ సమావేశంలో ఆవాస్ నాయకులు మహ్మద్ లతీఫ్, సయ్యద్, నజీర్, ప్రజా సంఘాల నాయకులు ఒగ్గు శ్రీను, వల్లపట్ల శోభన్‌బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ముత్యాలమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బ ంగా సర్పంచ్ ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం భక్తి భావానికి నిదర్శనమన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనాలను ఎత్తి ఊరేగింపు ద్వారా అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం కోళ్లను, యాటలను అమ్మవారికి బలిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నారం బ్రిడ్జి సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, నాయకులు ఎగ్గడి మురళి, మామిడి శోభన్‌బాబు, ధనియాకుల శ్రీనివాస్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల సన్నాహక సమావేశం

**పెన్‌పహాడ్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో మండల ఇంచార్జి పుట్టల మల్లేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ మండల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇంచార్జి తూరుగంటి అంజన్న మాదిగ మాట్లాడుతూ ఆగస్టు చివరి వారంలో హైద్రాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతంలో భాగంగా ఈ నెల 17న సూర్యాపేట జిల్లా సన్నాహక సమావేశాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున జిల్లాలోని ఎమార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మండల కోకన్వీనర్లుగా గంగారపు నాగార్జున, గుగ్గిళ్ల శ్యాంసన్, కొండేటి గోపి,



మామిడి వెంకటేష్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి, మామిడి కరుణాకర్, ముల్కలపల్లి రవి, నందిపాటి భాస్కర్, ఎరకచర్ల శ్రీనివాస్, ఒగ్గు ప్రవీణ్, కొండమీది సోమయ్య, కొండమీది గోపి, గంగారపు నగేష్, మచ్చ నరేష్, లక్కపాక కరుణాకర్, పగడాల భిక్షం, తరాల కిరీటి యాదవ్, జినకల నాగార్జున, మామిడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు నిర్దిష్ట వేతనం ఇవ్వాలి

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాలో ఆశా కార్యకర్తల నిర్దిష్ట వేతన విషయంలో ముఖ్యమయంత్రి చొరవ చూపాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గాదరి కిషోర్‌కుమార్ తీసుకుని న్యాయం చేసే దిశగా ముందుకు పోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆశా కార్యకర్తలకు నిర్దిష్ట వేతనం రూ. 21 వేలు నిర్ణయించుట గురించి తెలంగాణ రాష్ట్రంలో గత 17 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు అనేక జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, పనులను, సర్వేలను దిగ్విజయంగా చేయడంలో ఎనో ్న కష్టాలు పడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారన్నారు. కరోనా సమయంలో కూడా కింది స్థాయిలో ఉన్న ఆశా కార్యకర్తలు చేసిన కృషి అందరికీ తెలిసిందేనన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష ్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు భూతరాజు సైదులు, యాతాకుల మధుబాబు, కొండ్ల శ్రీనివాస్, ప్రసాద్, మల్లారెడ్డి, ఆశా యూనియన్ నాయకులు కవిత, అరుణ, విజయలక్ష్మి, కళమ్మ, లక్ష్మి, కనకమ్మ, రెహానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యలన్నింటిని పరిష్కరించి బడుగు బలహీన వర్గాలు అత్యధికంగా విద్యను అభ్యసించే పాఠశాల విద్యా రంగాన్ని పరిరక్షించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం టిపియుయుఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ ఎదుట సమస్యల సాధన కొరకు ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని అన్ని కేటగిరిల ఉపాధ్యాయులు, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, సమస్యలతో సతమతమవుతున్నారని, పాఠశాలలు మౌలిక వసతుల కల్పన, పారిశుద్య కార్మికులు లేక పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దృష్టిసారించి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్మూర్తి, లింగంపల్లి హరిప్రసాద్, గోదేశి రామారావు, బ్రహ్మాచారి, పరంజ్యోతి, యాణాల వెంకట్‌రెడ్డి, తిరుమలేష్, శ్రీనివాస్, రవికుమార్, రవీందర్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అధిక దిగుబడులకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి

మోటకొండూరు (ప్రభాతవార్త):

అధిక దిగుబడులకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారిని కె.అనురాధ సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మావతి, మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్లు గురువారం ఏరువాక కేంద్రం భువనగిరి, వ్యవసాయ శాఖ భువనగిరి కోరమండల్ ఇంటర్నేషనల్ సౌజన్యంతో రైతుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, వారు మాట్లాడుతూ.. వరి, పత్తి సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులను సాధించాలని రైతులకు సూచించారు. అలాగే ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్‌కుమార్ వరి, పత్తి పంటలను ఆశించు పురుగు తెగుళ్ల నివారణా చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొని సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం పంటలను పరిశీలించారు. వ్యవసాయశాఖ హైదరాబాద్ రాజేంద్రనగర్ బీఎస్సీ నాలుగవ సంవత్సరం



విద్యార్థినిలు మధువాణి, కీర్తి, సెంగార్, పూజిత, జెస్సికా, చందన రైతు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని నసీమా, ఏఈఓలు రమేష్, శివాని, సంధ్య, వినీత, భూమళ్ళ ఐలయ్య, నరసింహారావు, అనంతుల మోహన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రతాపరెడ్డి, సుదీర్, మల్ల వెంకటేష్, బుగ్గ భాస్కర్, బాల్ద సిద్దులు, నాగేందర్, పండరీనాథ్, మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు మగ్గం పరికరాల పంపిణీ

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :

ఆత్మకూరు(ఎం) మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో మాజీ జాతీయ హ్యాండ్లూమ్ సభ్యులు కర్నాటి ధనుంజయ్య చేతులమీదుగా చేనేత కార్మికులకు ఫ్రేమ్ మగ్గాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనంజయ్య మాట్లాడుతూ .. చేనేత కార్మికులు 10 శాతం కడితే ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివర్ సెంటర్ అధికారి శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్ది రాములు, సర్పంచ్ దంప వెంకటమ్మ, బిజెపీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, పద్మశాలి సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎలగందుల మహేష్,



గాడిపెల్లి ఉదయ్‌కుమార్, నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, పొడుగు వెంకటేష్, మజ్జిగ నరేష్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గుర్రం చైతన్య, మండల మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడ్ల అనిత సత్తిరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ చంద్రమౌళి, బూత్ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉచిత బస్ పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త :

ఆత్మకూరు(ఎం) మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సరస్వతి విద్యాలయంకు వివిధ గ్రామాల నుండి చదువుకునేందుకు వస్తున్న 150 మంది విద్యార్థులకు ఉచిత బస్ పాసులను బిజేపీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు ఉన్న ఊరు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గజరాజు కాశీనాథ్, మాజీ మండల అధ్యక్షులు బందారి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గుర్రం చైతన్య, మండల మహిళా మోర్చా



ప్రధాన కార్యదర్శి ఎడ్ల అనితసత్తిరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కో.కన్వీనర్ గాడిపల్లి ఉదయ్‌కుమార్, బూత్ అధ్యక్షులు మత్స్యగిరి, నరేష్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, మండల నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, విలేజ్ బస్ ఆఫీసర్ శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు గడువును పెంచాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుల గడువును పెంచాలని, కనీసం 30 రోజుల సమయం ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా గృహలక్ష్మి పథకాన్ని నిర్వహించాలని చూస్తుందని, నిరంతర ప్రక్రియ అని చెబుతూనే అధికారులకు మాత్రం నిర్ణీత గడువు విధించడం సమంజసం కాదని, గతంలో బీసీ బంధు పేరిట కొందరికి మాత్రమే రూ.లక్ష రుణం ఇస్తామని చెప్పి మోసం చేసిన విధంగా గృహలక్ష్మి పథకం పేరుతో పేద ప్రజలను మరొకసారి మోసం చేస్తుందని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు అందే వరకు ఈ ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, బీజేవైఎం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ బానోత్ నరేందర్ నాయక్, నరసింహా నాయక్, రామచంద్రం, తరుణ్ శ్రీహరి, గోనే అంజయ్య, వెంకటేష్, ఆడవయ్య, కోనే రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పలువురు బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన వారు గురువారం ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డు మెంబర్లు, గాందల సిద్దులు, 3వ వార్డు సభ్యులు, కల్లెం బాలకృష్ణ, 2వ వార్డు సభ్యులు, పద్మశాలి సంఘం పెద్దలు బల్ల బాలయ్య, పెంట దామోదర్, కుందేన రాజయ్య, పుండరీకం, గౌడ సంఘం కుల పెద్ద, కల్లెం యాదగిరి, కల్లెం రామస్వామి, కురుమ సంఘం నాయకులు కాకల్ల స్వామి, యువత కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరారు.



## గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి కోరారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కొండపాక భిక్షపతి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జనార్ధన్, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వి.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎండి.శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

## గీతకార్మికుడి అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

వలిగొండ, (ప్రభాతవార్త :



మండలంలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు బత్తుల శ్రీనివాస్ బుధవారం తాటి చెట్టుపై నుండి పడి మృతిచెందగా గురువారం నిర్వహించిన అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, బదుగు సత్యనారాయణ, గుండు ధానయ్య, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ గూడూరు వెంకట్‌రెడ్డి, సంజీవరెడ్డి, మునుగుంట్ల అశోక్, పంజాల రమేష్, పెద్దబోయిన వెంకటేశం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిణి విధుల నుండి తొలగించాలని వినతి

మోత్కూరు, (ప్రభాతవార్త ::



మోత్కూరు మండల విద్యాధికారిణి తక్షణమే బాధ్యతల నుండి తొలగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.మనోహర్‌రెడ్డికి టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖపక్షాన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి, మాట్లాడుతూ .. మండల విద్యాధికారి ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నా అక్రమంగా విద్యాధికారిగా నిర్వహిస్తూ అక్రమ డిప్యూటేషన్ల ఫైరవీలు చేస్తూ నిజాయతీగా పనిచేసే ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణమే అతడిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బంధారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి అన్నారపు సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు కే.మమత, టీ.ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

## 366వ రోజుకు చేరుకున్న దీక్షలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ గురువారం 366వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లురిచిన్న పోచయ్య, బొమ్మ నవీన్, సీసా శ్రీపతి, బల్ల మహేష్, గంధమల్ల వెంకటేశం, ఎలగందుల శ్రీనివాస్, గుజ్జరంచంద్రం, బల్లనరహరి, కటకం నగేష్, కటకం శివ, శ్యామలాభాస్కర్, కటకం ప్రశాంత్, గోళి కిరణ్, కటకం గణేష్, గణపురం నర్సింహులు, లెల్లపాటి పాపిరెడ్డి, బల్ల బలరాజు, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సి రెడ్డి, ఆదెప్పు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చాలి

*తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)*

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు గురువారం నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కష్ట సమయంలో తాము ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రోగులకు సేవలు అందించామని అన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఏఎన్ఎం పరీక్షలను రద్దు చేసి వైద్య ఆరోగ్యశాఖలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న తమకు వెయిటేజీ మార్కులు 30కి పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరేషన్ చేసి క్రమబద్ధీకరించాలని కోరారు. ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాజారామ్ ఏఎన్ఎంలు చేస్తున్న నిరసన దీక్షకు తమ



పూర్తి మద్దతు ప్రకటించారు. వారు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో 2వ ఏఎన్ఎం జయమ్మ, రూప, కమల, స్వప్న, భారతి, స్వాతి, రజిత, బేబి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

*తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి మమత అన్నారు. గురువారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో జరిగిన యూత్ జోడో బూత్ జోడో మరియు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి



నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము జోహార్, గ్రామ సర్పంచ్ వయ్య యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల సోషలన మీడియా కో ఆర్డినేటర్ హరీష్, సతీష్, మహేష్, అంజి, మురళి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికరంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

*తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)*

కార్మిక రంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రాజారామ్, జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక కోడ్‌లను అన్ని రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా చేయడమంటే కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని అదేవిధంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు పని భద్రత కల్పించి ఈఎస్ఐ పిఎఫ్‌లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.



అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి హరిచంద్రప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, ఏఐటియుసి నాయకులు మల్లెపాక లక్ష్మయ్య, గూడ నర్సయ్య, వెంకన్న, అజ్జర్, సైదులు, ఆంధ్రయ్య, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

*శాలిగౌరారం 10 (ప్రభాతవార్త)*

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం శాలిగౌరారంకు విచ్చేసి పలు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి శాలిగౌరారం, గురజాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. బాలిశెట్టిగూడెంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రామగిరి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని నల్లవాగుల దేవేందర్ ఇటీవల మరణించగా శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబానికి గురువారం తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.5000 తో పాటు 50 కేజీల బియ్యాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ఇన్‌చార్జి గునిగంటి సంతోష్‌గౌడ్, ఎల్లబోయిన భిక్షం, కటకం సూరయ్య, ఆకారపు భాస్కర్, రవికుమార్, పరమేష్, వెంకన్న, జలందర్, రవి, జి.వెంకన్న, అనిల్, భిక్షం, బాబు, సాయికిరణ్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

*నూతనకల్ 10 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని మిరియాల గ్రామంలో బోనాల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి అనంతరం యాట పోతులను కోడి పుంజులను పోతరాజుకు బలిహరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి సునీత వెంకన్న, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ కనకటి పల్ల వెంకన్న, ఉప సర్పంచ్ మన్యం రమేష్, మధు, చిన్న నరేష్, శ్రావణ్, శ్రీకాంత్, సతీష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

*నాగారం 10 (ప్రభాతవార్త)*

గ్రామ దేవతైన ముత్యాలమ్మ బోనాల పండుగను నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని డి.కొత్తపల్లి, నాగారం బంగ్లా, వస్తాల, పసునూరు గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రజలు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లను రంగు రంగు కాగితాలతో అలంకరించుకొని అమ్మవారి చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో జీవించేలా చూడాలని వేడుకొని బోనాలు సమర్పించారు.




## గిరిజనగూడెంలో కాంగ్రెస్ నాయకుని పల్లెనిద్ర

*తుంగతుర్తి 10 (ప్రభాతవార్త)*



గిరిజన తండాల్లో ఉన్న పేద గిరిజనులను ప్రభుత్వం ఆదుకోని ఆర్థికసాయం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఆదివాసీ గిరిజన దినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి మండల పరిధిలోని బాపని తండా గ్రామపంచాయతీలో పల్లె నిద్ర చేశారు. ఈ మేరకు రాత్రి గిరిజనుల అందరిని కూర్చోపెట్టి వారి సమస్యలతో పాటు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని వారికి మూడు లక్షల రూపాయలు అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. తండాలో భూక్య గురువయ్య, భూక్య కౌసల్య, భూక్య వెంకన్నల ఇల్లు శిథిలావస్థ స్థితిలో అధ్వానంగా ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. తండాల్లో ఉన్న పేద గిరిజనులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. గిరిజనుల కోసం గిరిజన బంధు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పేద గిరిజనులకు గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షల ఆర్థికసాయం అందజేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాత్విక్‌కు ఆర్థికసాయం

*తిరుమలగిరి 10 (ప్రభాతవార్త)*



హైకోర్టు అడ్వకేట్ నక్కల సురేందర్ జన్మదినం సందర్భంగా ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన సాత్విక్ అనే పేద విద్యార్థికి పూర్తి ఫీజు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ మంచి భవిష్యత్తు కోసం పేద ప్రజలకు మా సహకారం ఎప్పటికి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్ ట్రస్టుఆధ్వర్యంలో తన వంతు సహకారం పేద ప్రజల పక్షాన ఎప్పటికి ఉంటుందని లయన్ నక్కల సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, లయన్ సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, జలగం రామచంద్రన్‌గౌడ్, నరేందర్, శ్రీనివాస్, విక్రం, మురళి, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి మండల కార్యనిర్వహణ కార్యదర్శిగా జమ్మిలాల్

*తిరుమలగిరి 10 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షుడిగా గుండెపురి ఎంపిటిసి ధారవత్ జమ్మిలాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధ్బంగా జమ్మిలాల్ మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన తెలిపారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని నిరసన

***నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



గత 16 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో సెకండ్ ఏఎన్ఎంలుగా పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కో రుతూ నేరేడుచర్ల ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 26న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి ఎలాంటి పరీక్షలు లేకుండానే సెకండ్ ఏఎన్ఎంలుగా ఉన్న మమ్ములను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన కెసిఆర్ కిట్, ఆన్‌లైన్, ఐఎస్ఐపి, సంజీవిని, యు విన్ ఆన్‌లైన్ మరియు ఆన్‌లైన్‌లో 44 రికార్డులు మెయిన్‌టైన్ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డెలివరీలు, పిల్లల వ్యాధినిరోధక టీకాలు, పాఠశాలలను సందర్శించుట మరియు కిషోర బాలలకు వ్యక్తిగత శుభ్రత మరియు బిపి, షుగర్ వ్యాధిగ్రసు_్తలకు సేవలందిస్తున్నట్లు వారు తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడ ప్రాణాలకు తెగించి కోవిడ్ టెస్టులు, వ్యాక్సినేషన్ చేశామని, ప్రతి ఒక్క ఏఎన్ఎం 5వేల నుండి 12వేల జనాభాకు సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. తాము చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని సెకండ్ ఏఎన్ఎంలుగా రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు ఎం.రేణుక, జి.సునీత, ఎం.మమత, బి.నాగేంద్ర, బి.నాగమణి, ఎం.నాగేంద్ర, పి.భూలక్ష్మి, ఆర్.నాగేంద్ర, శ్యామల పాల్గొన్నారు.

# పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి

***నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



రాజ్యాధికార సాధన కోసం ఈనెల 13న ఆదివారం కోరుట్లలో రాజకీయాలకు అతీతంగా నిర్వహించే పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ పద్మశాలీ సంఘం అధ్యక్షు లు గుర్రం మార క్ండేయ పిలుపునిచ్చారు. నేరేడుచర్లలో పద్మశాలీ సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు ఆధ్వ ర్యంలో యుద్ధభేరి మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలోఅన్ని రాజకీయ పార్టీలు తమకు 10 ఎమ్మెల్యే, 2 ఎంపి, 2 ఎమ్మెల్సీ, ఒక రాజ్యసభ ఎంపి సీటు కేటాయించాలని, పద్మశాలీలకు డిక్లరేషన్ ప్రకటించాలని పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. చేనేత కార్మికులకే కాక పద్మశాలీలలోని ప్రతి బీద వారికి పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని, రంగులను, నూలును 100శాతం సబ్సిడీతో ఇవ్వాలని డిమా ండ్ చేశారు. ఈనెల 13న జరిగే రాజకీయ యుద్ధభేరి బహిరంగసభకు ప్రతి పద్మశాలీ ఇంటికి ఒకరు చొప్పున భారీగా తరలివచ్చి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## హుజూర్ నగర్





# గృహలక్ష్మి దరఖాస్తులకు గడువు పెంచాలి

***మేళ్ళచెరువు ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం జరిగిన సిఐటియు, సిపిఎం సమావేశాలలో సిఐటియు జిల్లా బాధ్యులు, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో దరఖాస్తులు ఇచ్చేందుకుగడువు పెంచాలని రాష్ట్ర ప్రభుతా ్వన్ని కోరారు. ఈనెల 12వ తేది వరకే దరఖాస్తులు తీసుకునేందుకు అవకాశం ఇచ్చారని, కనీసం ఈనెల 20వ తేది వరకు గృహలక్ష్మి దరఖాస్తులు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. తదుపరి రెవిన్యూ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య నాయకులు కాలంగి వెంకటేశ్వర్లు, బత్తుల సైదులు, గోవిందు, సైదా, శ్రీను, సారెడ్డి పాపిరెడ్డితోపాటు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక నిరుపేదలు పాల్గొన్నారు

# విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

***మఠంపల్లి ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం గ్రామ సర ్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి విద్యారు ్థలకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకుపాఠశాలల్లో, వసతి గృహాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధా ్యయురాలు రాజకుమారి, ఉపాధ్యాయులుసుధారాణి, వీరస్వామి, బోసుబాబు, రంగారావు, జ్యోతి, సుందరమ్మ, పిఈటి ముక్కంటి, విదా ్యర్థులు పాల్గొనా ్నరు.

# ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

***మఠంపల్లి ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో చేస్తున్న తమను వెంటనే రెగ్యులర్ చేయాలని గురువారం మండలకేంద్రంలో మండలవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండలకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద నిరసన వ్యక్త ం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008 నుండి తాము విధుల్లో ఉన్నామని, ఎలాంటి అలవెన్స్‌లు లేకుండా విధులు నిర్వహిస్తున్నామని, కరోనా టైంలో కుటుంబాలను వదిలి ప్రజలకు సేవ చేశామని అయినా మాకు గుర్తింపు లేకుండా పోయిందని ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే ఈనెల 16 నుండి ఉధృతం చేస్తామనివారన్నారు. ఈ కార్య క్రమంలో సైదమ్మ, సీతమ్మ, రజిని, సరిత, భూదేవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

***నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***





వరల్డ్ లయన్ ్సడే సందర్భంగా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్‌స్టాప్‌లో చెప్పులు కుట్టుకొని వృత్తిగా జీవిస్తున్న పేదలైన చింతలచెరువు శోభన్, చింతలచెరువు మోహన్‌కు 50 కేజీల బియ్యం, రూ.1500కిరాణం , రూ.700ల కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆరోగ్య రీత్యా పేదరికం దృష్ట్యా ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి నిరంతరంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాది .కారి లింగబోయిన రామకృష్ణ, జోన్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూరిబాబు, క్లబ్ సభ్యులుగుండా సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే అరిబండి వర్ధంతి

***నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***





మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ అరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్ధంతిని గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశాడన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ నాయకులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరపతయ్య, నీలా రామ్మూర్తి, కొండపల్లివరలక్ష్మి, తాడోజు శ్రీను, జానీ, లింగయ్య, సైదులు, మాలాద్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్య విజయం సాధించవచ్చు

***నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***



విద్యతో విజయం సాధించవచ్చు అని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్, పెంచికల్‌దిన్నె మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు ఆయన తాతగారైన అరిబండి లక్ష్మినారాయణ 25వ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విదా ్యర్థినీ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరిబండికి విద్య అన్నా, విద్యార్థులు అ న్నా ఎంతో ఇష్టమని ఆయన ఆశయ సాధనలో మనవడిగా 2002 నుండి విద్యార్థుల కోసం అనేక సేవా కార్య క్రమాలు చేస్తున్నానని, నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు లక్ష్మినారాయణ కారణమన్నారు. వి ద్యాపరంగా ఏ అవసరం వచ్చినా సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వరరావు, కొప్పు రామకృష్ణగౌడ్, కాసాని నాగరాజు తదితరులు పాల్గొన్నా రు.

# పోషక విలువల పెంపుదలకే రాగిజావ పంపిణీ

***హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 10 ప్రభాతవార్త***

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఎంఈవో సైదానాయక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహారం లోపం నివారించేందుకే రాగిజావ పంపిణీ జరుగుతుందన్నారు. ఈ రాగిజావలో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటుందని, పిల్లల ఎముకలకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయ శ్రీ, ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, లోకసాని శ్రీనివాసరెడ్డి, యరబోయిన ఉపేందర్, దీనారాణి, ఆర్య, వసంతరావు, శేషగిరి, రవీందర్‌రెడ్డి, జానీబేగం, సిఆర్‌పి సైదులు,శేఖర్, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బహుజన రాజ్యం రావాలి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

<u>*నల్లగొండ అర్బన్, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>

రాష్ట్రంలో బిఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్‌లో విద్యకు రూ. 60 వేల కోట్లు కేటాయించి తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన బహుజన విద్యార్థి గర్జనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ పాలనలో విద్యకు నిధులు కేటాయించమంటే మద్యానికి అధిక నిధులు కేటాయించి మద్యం అమ్మకాల్లో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపారని ఆరో పించారు. మద్యం టెండర్లలో స్వయంగా మంత్రులే బినామీ పేర్లతో టెండర్లు వేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమైందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అనుకూలమైన పాలసీ కోసం రూ. 100 కోట్లు లంచం చెల్లించడంలో



ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందన్నారు. విద్యకు మారుపేరు కావాల్సిన తెలంగాణ మద్యంలో నెంబర్ వన్‌గా చేసిన ఘనత కెసిఆర్‌దేనని విమర్శించారు. కల్వకుంట్ల కవితకు రూ. 25 లక్షల వాచ్ ఎక్కడి నుండి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. బహుజనుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి విద్యార్థి ముఖ్యమంత్రి అయినట్లే నన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే కెసిఆర్ దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి అంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. పేద ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే 2014 నుండి ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. 99 శాతం ఉన్న పేదలకు సంపద, రాజ్యాధికారం దక్కాలన్నదే బిఎస్పీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో వరుసగా పోటీ పరీక్షలు జరుగుతున్నందున గ్రూప్-2 అభ్యర్థులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలన్నారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే మహాత్మ జ్యోతిరావుపూలే విద్యా భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకటరెడ్డి, మొగిలిపాక నవీన్‌కుమార్, వెంకట్ ముదిగొండ, సాయిబాబా, మాధవి, అందే అజయ్, ఆకులపల్లి నరేష్, మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో నిరాశలో కూరుకుపోయిన తెలంగాణ ప్రజానీకం

<u>*నాంపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మేళ్లవాయి, ఫకీర్‌పూర్, సుంకిశాల, బిటిపురం, పగిడిపల్లి, ముష్టిపల్లి గ్రామాల్లో చేపట్టిన గడప గడపకు ప్రజా చైతన్యయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి ఆయా ౖగ్రామాల్లో పర్యటిస్తూ గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వబంగారు తెలంగాణ కల సాకారమవుతుందని భావించిన యువతకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని, కొండంత ఆశతో ఉద్యోగాలకై ఎదురు చూస్తున్న యువతను నైరాశ్యంలో పడేశారన్నారు. టిఆర్ఎస్ పాలనలో అవినీతి సొమ్మును కూడగట్టి ప్రజలకు లేని అమలు కాని పథకాలను ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఎర వేస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ వస్తేనే పేదల బతుకులు మారుతాయని ఆశించిన ప్రజల ఆశలు కెసిఆర్ పాలనలో అడియాశలయ్యాయని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, నిరుద్యోగ భృతి, దళిత బంధు వంటి అన్ని పథకాలు హామీలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని, ఎన్నికలు సమీపించే సరికి సంక్షేమ పథకాల




పేరుతో నాటకాలాడుతూ మరోమారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని విమర్శించారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగు తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని అధికారం చేజిక్కించుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్య క్షుడు కొమ్ముపాటి భిక్షం, పానుగంటి వెంకటయ్య, మట్టిపల్లి యాదయ్య, వెంకట్‌రెడ్డి, చాందుపాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

<u>*నడిగూడెం, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>



బుర్రా వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వల్లాపురం, సిరిపురం, కాగితరామచంద్రాపురం గ్రామాల్లో ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థులకు గురువారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి బ్యాగులను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్య ంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తన తాత బుర్రా వెంకటరెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు బ్యాగులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంచిగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బివిఆర్ ఫౌండేషన్ సభ్యులు బుర్రా ప్రమోద్‌రెడ్డి, నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్‌గౌడ్, సర్పంచ్ వెంకటరెడ్డి, కోదాడ గ్రంథాలయ చైర్మన్ రహీం, నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, చలపతి, ఆంజనేయులు, వెంకన్న, ఈదయ్య, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, యలమర్తి శౌరి, ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగవారిగూడెంలో జీవాల పంపిణీ

<u>*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని నాగవారి గూడెంకు చెందిన పెంపకం దారులకు రెండో విడత జీవాల పంపిణీ లో భాగంగా మంజూరు అయిన 7 యూనిట్ల జీవాలను సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ లబ్దిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సంˆదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధి కారి సర్వేల్, ఎంపిటిసి నర్రి పావని నర్సింహా, నాయకులు నలపరాజు రమేస్, జనిగెల యాదయ్య, సుర్వి లింగస్వామి, ఏర్పుల రమేష్ తదితరులున్నారు.

# దాతల సహకారం అభినందనీయం

<u>*అనంతగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>

పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు హరికిషన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోండ్రియాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడా



పోటీలకు బహుమతులు అందజేస్తానని పాఠశాల పూర ్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడు తాళ్లూరి వెంకట్ ప్రకటించిన సందర్భంగా ఆయనను అభినందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన వెంకట్ విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, గ్రామస్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.




# గర్భిణి స్త్రీలకు హెల్త్‌చెకప్

<u>*చండూరు,10ఆగస్టు,ప్రభావార్త:*</u>



ఐసిడిఎస్ ప్రాజెక్టు చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల 1,2కేంద్రాలకు చెందిన గర్భిణిలకు గురువారం డాక్టర్ మాస రాజు హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అమలయ్యే భోజనాలు పీహెచ్‌సి ఆసుపత్రినందు ఏర్పాటు చేశారు. అనంతరం సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. బిడనడ పుట్టిన వెంకటనే తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలలో శక్తి అధికంగా ఉంటుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లి పాలు అమృతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, మాజి ఎంపిపి తోకల వెంకన్న, ఎంపిడివో యాకూబ్ నాయక్ , మున్సిపల్ కమీషనర్ మొయినొద్దిన్, అంగన్వాడీ టీచర్లు ఏ.సునీత, ఆర్.సునీత, కేదారి, పి.సునీత, జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడిగా కుమార్‌నాయక్

<u>*దేవరకొండ,10ఆగస్టు,ప్రభావార్త:*</u>



ఎన్ఎస్‌యుఐ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడిగా నేనావత్ కుమార్ నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం అధ్యక్షుడు వెంకట్ బల్మూరి బుధ వారం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు గరువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కుమార్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన క్షేత్రస్థాయిలో సేవలందిస్తానన్నారు. నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యావ్యతిరేక పాలనపై పోరాడి, ఎన్ఎస్‌యుఐ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరికి కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ నియోజవకర్గ కార్యదర్శిగా పోలోజు సాయి

<u>*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త*</u>

మునుగోడు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శిగా పోలోజు సాయి నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ నియోజకవర ్గ అద్యక్షులు మహాంకాళి రాజేష్ ఖన్నా చేతుల మీదుగా నాయామక పత్రాన్ని అందుకున్నారు. పార్టీ బలోపేతం కోసం పాటుపడతానని, తనను నియమించిన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి శ్రవంతిరెడ్డి, శివసేనారెడ్డి, బర్రె నరేష్ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతన స్కేలు మంజూరు చేస్తూ వివిధ శాఖలకు కేటాయింపు, జూనియర్ పంచాతీ కార్యదర్శులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-4 నియామక ఉత్తర్వులను మంత్రి ముఖ్యఅథిదిగా హాజరై, అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గురువారం ఉద్యోగులుగా గ్రామ రెవెన్యూ సహాయకులకు నియామక పత్రాలను, 4 సంవత్సరాలు పనిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులను అందజేస్తున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన జీవితంలో గొప్ప మార్పును సాధించుకోబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం బహుశా మీరు కూడా ఊహించలేదని, ఈ స్థాయిలో ఒకేసారి జూనియర్ అసిస్టెంటుగా, రికార్డు అసిస్టెంటుగా మీ మీ చదువులను, సీనియార్టీని బట్టి ఈ రకమైన శాశ్వతమైన జీవితానికి భద్రతనిచ్చే ప్రభుత్వ ఉద్యోగాలకు వస్తామనే విషయంలో ఎప్పుడు ఎవరూ కలగనలేదన్నారు. ముఖ్యమంత్రి మొదటగా ప్రతిపాదన పెట్టినప్పుడు ఈ రాష్ట్ర నాయకులందరూ కూడా ఆశ్చర్యపోయారని, ఇది జరుగుతుందా లేదా అని నమ్మడానికి ఇబ్బంది పడ్డారని, మాకేదైనా జీతం పెంచండి లేదా ఉన్న దాంట్లో పర్మనెంట్ అవకాశం ఉంటే పరిశీలించమనే విజ్ఞప్తితో వారు కలిసినప్పుడు ముఖ్యమంత్రి చెప్పిన విషయం విని వారంతా షాక్ అయ్యారని అన్నారు. మీరే కాదు మా విద్యుత్ ఉద్యోగులు కూడా దాదాపు 20 వేల మంది అప్పటి వరకు 2014 ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా ఉండే వివిధ ఏజెన్సీల ద్వారా నియామకాలు పొంది ఆరు నెలలకు ఒకసారి కూడా జీతాలు రాక, ప్రభుత్వ ఏజెన్సీలకు వచ్చినా వారు జీతాలు ఇవ్వక, ఇచ్చే జీతంలో కూడ ఏజెన్సీలు కొంత విత్ డ్రా చేసుకొని వాళ్లను ఇబ్బంది పెడుతున్న సమయంలో మధ్య దళారుల పీడ వదిలించండి, కనీసం ఇచ్చే వేతనం నేరుగా ఇవ్వండి అనే విజ్ఞప్తితో ముందుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకుపోయినప్పుడు మనందరికీ వెలుగులునిచ్చే వీళ్ల జీవితాలు చీకటిలో ఉండడం కరెక్ట్ కాదని, వారికి కూడా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిని కోర్టులకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసిండు చాలా నుంది. ఇదే కాదు నేడు ఇంటింటికి మంచినీళ్ళు ఇచ్చి, మూడున్నర కోట్ల మంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు తీసుకువచ్చిన అత్యంత అద్భుత పథకం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని కూడా ఆపడానికి ప్రయత్నం చేశారు. ఇవ్వాళ తెలంగాణను అత్యంత నాగరికమైన ప్రాంతంగా నిలబెట్టడానికి చేశారు. ఇవ్వాళ తెలంగాణను అత్యంత నాగరికమైన ప్రాంతంగా నిలబెట్టడానికి ఉపయోగపడే, కరువు నుండి శాశ్వతంగా పీడను విరగడ చేసే, తెలంగాణను శాశ్వతంగా పచ్చదనంతో నింపే అద్భుతే ప్రాజెక్టు కాళేశ్వరంపై కూడా కేసులు వేసి చివరి క్షణం దాకా ఆపడానికి ప్రయత్నం చేశారు. తెలంగాణకు ఉపయోగపడే పని చేయకపోగా ఎక్కడ వీలైతే అక్కడ తెలంగాణకు ఉపయోగపడే పనులకు భంగం కలిగిస్తూ పచ్చగా ఉన్న తెలంగాణను అక్కడ కలిపి తెలంగాణను ఎడారి ప్రాంతంగా చేసి, ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో వెల్లివిరిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను రెండు నదుల నీళ్లలో హక్కుండి ఒక్క చుక్క నీరు కూడా నీళ్లివ్వక ఫ్లోరిన్ వ్యాధికి మనల్ని అప్పగించి రెండున్నర లక్షల మందికి పైగా నల్లగొండ బిడ్డలు నాశనమవడానికి కారమైన వాళ్లు, ఒక దశలో ఐక్యరాజ్య సమితి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో ఉన్న నల్లగొండ జిల్లా మీరు మంచినీరు, సాగు నీరు ఇవ్వక ఇవే పరిస్థితులు కొనసాగితే అతి తొందరలోనే నిర్మానుష్యవమౌతుందని, నో మాన్యన్ జోన్‌గా మారుతండుదని చేసిన హెచ్చరికలను కూడా ఆనాటి పరిపాలకులు పట్టించుకోలేదని అన్నారు. ఆ బాధలను తరిమికొట్టాలని ముఖ్యమంత్రి శాశ్వతంగా కాలువల ద్వారా నీరిచ్చి ఫ్లోరోసిస్ను తరిమెయ్యాలనే కూడా కొంతమంది కేసు వేసి ఆపడం జరిగింది. ఈరోజు జూనియర్ పంచాయతీ సెక్రటరీలను చూసి గర్వపడాలని అన్నారు. ఈరోజు భారతదేశంలో ఏ అవార్డు వచ్చినా మొదటగా మనకే వస్తున్నాయంటే అందుకు కారణం పంచాయతీ సెక్రటరీలో అని, వారి కృషి వల్లనే ఈరోజు దేశంలో తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే పౌరులుగా మన బాధ్యతలు ఏమిటో ఆలోచించాలని, చర్చించాలని అన్నారు. శాశ్వతమైన ఉద్యోగులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో స్థానం సంపాదించుకోబోతున్న మీ అందరికి నా శుభాకాంక్షలని, ప్రభుత్వానికి సేవలందించాలని, ముఖ్యమంత్రి కానుకగా మీకిచ్చిన ఉద్యోగాన్ని ఇష్టంగా, ప్రేమతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని, ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చడానికి మీరందరూ ముందుండాలని అన్నారు. పర్మనెంట్ కాని పంచాయతీ సెక్రటరీలను వారం రోజులలో వెరిఫై చేసి అందరికి ఉద్యోగాలివ్వాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పిటీసీ అనురాధ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విఆర్‌ఏలు, జేపీఎస్‌లు పాల్గొన్నారు.





# కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసిన ఎంపి బడుగుల లింగయ్య యాదవ్



**కేతేపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త :** గురువారం ఢిల్లీలోని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ని పార్లమెంట్‌లో వారి కార్యాలయంలో కలిసి సికింద్రాబాద్ నుండి ఆలేరు వరకు ఎంఎంటిఎస్ సర్వీసులు నడపాలని, బిబినగర్ నడికుడ మధ్య డబుల్ లైన్ (డబ్లింగ్), దామరచర్ల వయా జాన్‌పహాడ్ జగ్గయ్యపేట లైన్‌లో విద్యుతీకరణ అయి ఉండి ప్రస్తుతం గూడ్స్ రైలు నడుస్తుంది. ఈ లైన్‌లో ప్యాసింజర్ రైలు నడపాలని అదేవిదంగా చిట్యాల మనుగోడు వెళ్లే రోడ్డులో రైల్వే బ్రిడ్జికి బదులుగా అండర్‌పాస్ కావాలని యాదాద్రి నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలని అలాగే రాష్ట్రంలో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్‌లో మిర్యాలగూడ స్టేషన్ ఒకటి దీనిని ప్రత్యేకించి ప్రయాణికులకు అన్ని వసతులు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# జాతీయ రహదారిపై ఇసుక మేటలు... ప్రమాదకరంగా మారి



**చిట్యాల రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :** హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై మట్టి, ఇసుక మేట వేసింది. ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కేటాయించిన దారి పొడవునా పలుచోట్ల మట్టి, ఇసుక పేరుకుపోవడంతో ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాలు పక్క నుండి వెళ్తున్నప్పుడు ది ్వచక్రవాహనదారులు ఇసుక మీదుగా ప్రయాణిస్తూ కింద పడిపోతున్నారు. ఈ ప్రాంతంలో రాకపోకలకు ద్విచక్రవాహనదారులు భయపడిపోతున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి 65కు ఇరువైపులా దాబా హోటళ్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, అలాగే వెలిమినేడు గ్రామ శివారులోని దాబా హోటళ్లకు వాహనాలు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై అంచుల వెంట మట్టి, ఇసుక పేరుకుపోయింది. అలాగే చిట్యాల పట్టణ కేంద్రంలోని పాల కేంద్రం సమీపంలో రైల్వే వంతెన కింద రోడ్డుపై ఇరువైపులా ఇసుక మేట వేసింది. దీంతో ద్విచక్రవాహనదారులు ఆ రోడ్డుపై ప్రయాణిస్తూ అదుపు తప్పి కిందపడి పలువురు గాయాలపాలయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి పక్కకన ఉన్న మట్టి కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో భారీ వాహనాలు వచ్చే సమయంలో రోడ్డు దిగే వాహనదారులకు గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. జిఎంఆర్ గుత్తేదారు సంస్థ అధికారులు స్పందించి వెంటనే మట్టి, ఇసుకను తొలగింపజేయాలని, గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.



**మట్టి, ఇసుకను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం: శ్రీధర్‌రెడ్డి, జిఎంఆర్ మేనేజర్**

ఇటీవల కురిసిన వర్షాల వలన జీతీయ రహదారిపై పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించలేకపోయాం. వెంటనే సిబ్బందిని పంపించి రహదారిపై పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఇసుక మేటలతో ప్రమా దాలు జరగకుండా కూడా తగు చర్యలు చేపడతాం.

**రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించాలి: మేడి హరికృష్ణ, జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి**



జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కేటాయించిన మార్గంలో మట్టి, ఇసుక మేటలు పేరుకుపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. జిఎంఆర్ అధికారులు వెంటనే స్పందించి మట్టి, ఇసుకను తొలగించాలన్నారు. ఇటీవల వర్షాలకు రహదారి పక్కన మట్టి కోతకు గురై గుంతలు పడిన వాటిని కూడా పూడ్చి ప్రమాదాలను నివారించాలని కోరారు.

# ప్రచార వాహనాలను ప్రారంభించిన : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన పిఎం స్వనిధి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్రచార వాహనాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, ఎస్‌బిఐ జి.యం. ప్రశాంత్ కుమార్ బారియర్‌తో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో ఎస్‌బిఐ ఏర్పాటుచేసిన మూడు ప్రచార వాహనాల ద్వారా పి.ఎం. స్వనిధి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకం ద్వారా వీధి విక్రయదారులకు అందచేయనున్న చేయూత, రుణ పంపిణీపై విస్తృత ప్రచారం గావించి అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు. పి.ఎం. స్వనిధి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలణా సంస్థ మెప్మా ద్వారా పట్టణ చిరువ్యాపారులకు పి.ఎం స్వనిధి ద్వారా మొత్తం 17,743 మంది గుర్తించగా, అందులో మొదటి విడతగా 14,642 మందికి ఒక్కొక్కరికి రూ. 10వేలు, రెండవ విడతగా 6,624 మందికి ఒక్కొక్కరికి రూ. 20వేలు, మూడవ విడతగా 2,530 మందికి ఒక్కొక్కరికి రూ. 50వేలు బ్యాంక్‌ల ద్వారా రుణం మంజూరు చేసినట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో గల గతంలో పి.ఎం స్వనిధి పథకం ద్వారా నమోదు అయి లోనుమంజూరు కానుటువంటి వీధి వ్యాపారులు, నూతనంగా లోను పొందుటకు వీధి వ్యాపారులు మెప్మా విభాగం నందు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు.

వీధి విక్రయదారుల నమోదు కొరకు తమ పూర్తి వివరాలు అనగా 2పాస్‌ఫోటో సైజు ఫోటోలు, ఓటర్ ఐడి కార్డు, ఆధార్‌కార్డు ప్రతులతో సంబంధిత మున్సిపల్ మెప్మా విభాగంలో సంప్రదించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆర్‌యం అలీముద్దీన్, ఎల్‌డిఎం శ్రామిక్, చీఫ్ మేనేజర్‌లు సుధాకర్‌రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.